ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 21-06-2026 పేజీలు : 16

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

**20 లీటర్ల గుడుంబా స్వాధీనం**

**అక్రమంగా గుడుంబా తయారీ చేస్తే కఠిన చర్యలు తప్పవు: పోలీసులు..!**



3 పేజీలో...

## రాజి మార్గమే రాజ మార్గం

**- జడ్జి స్వరూప కాటం..**

ఇల్లందు, జూన్ 20 (విజన్ ఆంధ్ర) ఈ శనివారం స్థానిక ఇల్లందు కోర్టు నందు ఈరోజు ఉదయం మండలా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ.. కక్షిదారులు గ్రామస్థాయిలో క్షణికావేశలకు వెళ్లకుండా సామరస్యంగా జీవనం గడపాలని, ఆదర్శ జీవితం గడపాలని, విలువైన సమయాన్ని డబ్బును వృధా చేసుకోకుండా పంతాలకు పోకుండా క్షణికావేశంలో పెట్టుకున్న రాజీ పడదగిన కేసులు ఇరుపక్షాలు సమన్వయంతో కోర్టుకి వచ్చి రాజి కుదుర్చుకొని ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపినారు. గృహింస కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్ ధావాలు,బ్యాంకు కేసులు, అన్ని కలిపి మొత్తం 807 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. కే. యం. డి కాసిం, సీనియర్ న్యాయవాదులు, ఎన్. మల్లికార్జునరావు, పి. బాలకృష్ణ, దంతాల ఆనంద్, పెద్దూరి వెంకట నరసయ్య, జూనియర్ న్యాయవాదులు కే. ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తిక్, కోర్టు సూపర్డెంట్ శ్రీరంగం రామకృష్ణ, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి జూన్ 23న 'ఛలో సచివాలయం'

**అక్రమ ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

**కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపార ధోరణికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్**

**తెలంగాణ విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలని యూఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి**

**విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొనాలి : చంద్రకాంత్**

13 పేజీలో...

## ఒడిశా బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం

ఇక నుండి రాష్ట్రం లో KG TO T PG విద్య పూర్తిగా ఉచితంగా అందించనున్నారు... అన్ని ప్రభుత్వ,, పాఠశాలలు,, కళాశాలలు,, యూనివర్సిటీ లు ఈ ఉచిత విద్య అమలు చేయనున్నారని బీజేపీ సీఎం మెహన్ చరణ్ తెలిపారు.అంతే కాదు దేశం లో ఇలా ఎస్త్ర టు జూస్త్ర ఉచిత విద్య అందించే మొదటి రాష్ట్రం ఒడిశా అని తెలిపారు.... సోమరిపోతులను చేసే దరిద్రపు ఉచిత పథకాల కన్న ఇలా విద్యా,, వైద్యశీ మంచి క్వాలిటీ తో అందిస్తే నిజంగా ప్రజలకు ఉపయోగశీ,, పైగా ఆర్థికంగా ఇబ్బందులు తగ్గుతాయి....



## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి

2 పేజీలో...

## రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో అపరిశుభ్ర శౌచాలయాలు

**- విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమా?**

**- నిర్లక్ష్య తీరుపై ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ ఆగ్రహం**

**- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో అధికారుల వైఫల్యమని విమర్శ**

13 పేజీలో...

## కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే టీఆర్ఆర్

పరిగి, జూన్ 20(విజన్ ఆంధ్ర ): కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ శాఖ మరియు క్రీడల శాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వరని శనివారం పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ ఐ ఆర్ ) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తన కుమార్తె మేఘనా రెడ్డి తో కలిసి బెంగళూరులోని ఆయన నివాసంలో ఉప ముఖ్యమంత్రి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గత క్యాబినెట్ లో రాష్ట్ర హోం శాఖ మంత్రిగా సేవలందించిన జి. పరమేశ్వర ప్రస్తుతం ముఖ్యమంత్రి డి. కె. శివకుమార్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.



## ఆదివాసీల మధ్య చిచ్చుపెట్టే కుట్ర చేస్తే ఊరుకునేది లేదు

**- ఆదివాసీ సంఘాల నాయకులు**

జన్నారం, జూన్ 20 (విజన్ ఆంధ్ర) : జన్నారం మం డల ఆదివాసీల మధ్య మండలానికి చెందిన కొంద రు వ్యక్తులు చిచ్చుపెట్టే కుట్ర చేస్తున్నారని అలాం టి పనులు మనుకోకుంటే ఊరుకునేది లేదని ఆది వాసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. శుక్రవారం రోజున మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు రాయసీడం కాళీ, అసి ఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ మాట్లాడు తూ ఆదివాసీ సంఘాలు ఐక్యంగా ఉండి పోరాటా లు చేస్తోందని, కొం దరు కావాలని వారిని దెబ్బతీ యాలనే చూస్తున్నారని ఆరోపించారు. జన్నారం లోని ఆదివాసీ మహిళకు చెందిన భూమిని రెవె న్యూ అధికారులు అప్పగించాలని లేకపోతే ఆందో ళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రా జోండ్ సేవా సమితి అధ్యక్షుడు హన్మంతరావు, నా యకులు మనోజ్, చిన్ను, ధర్ము, గంగు, జంగు, రాజే శ్, శ్రీనివాస్, వసంత్, నాగార్జున, లక్ష్మన్, రాము, పురుషోత్తం, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సోనాల లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయండి

బోథ్, జూన్ 20. (విజన్ ఆంధ్ర) :ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత తుల అరుణ్ కుమార్ కోరారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని సామాజిక సేవకుడు, కాంగ్రెస్ నాయకుడు తుల అరుణ్ కుమార్ శనివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావును, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి లను కోరుతూ వినతిపత్రంను అందించారు. సోనాల మండలం విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతమని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు అత్యవసరమని ఆయన వివరించారు. అరుణ్ కుమార్ వినతి పట్ల మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు సానుకూలంగా స్పందించినట్లు, పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తుల అరుణ్ కుమార్ తెలిపారు.

# షామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు శ్రీకారం

**2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం**

- **ఆగస్టు 1 నుంచి తరగతుల ప్రారంభం**

**ఎలక్ట్రీషియన్, ఫిట్టర్‌తో పాటు ఆధునిక సాంకేతిక కోర్సులు అందుబాటులో**

**- పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు అవకాశం**

**ఉపాధి, అప్రెంటిస్‌షిప్ అవకాశాలకు బాటలు వేసే శిక్షణ**

పేట్ బషీరాబాద్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని షామీర్‌పేట్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో సంప్రదాయ ట్రేడ్లతో పాటు ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పలు సాంకేతిక కోర్సుల్లో విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ వెల్లడించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులు. ప్రవేశాలు పూర్తిగా మెరిట్ ఆధారంగా నిర్వహించబడతాయని, ఎంపికైన విద్యార్థులకు ఆగస్టు 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ వంటి సంప్రదాయ ట్రేడ్లతో పాటు అడ్వాన??స్డ్ సిఎన్‌సి మెషినింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఎంఈవీ), ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, బేసిక్ డిజైన్ అండ్ వర్చువల్ వెరిఫికేషన్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కోర్సులు విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలకంగా నిలుస్తాయని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి అప్రెంటిస్‌షిప్ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ప్రవేశాల కోసం విద్యార్థులు ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, ఫొటోలు తదితర పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు తెలంగాణ ఐటీఐ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా షామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐను సంప్రదించాలని సూచించారు. ప్రిన్సిపాల్ హరి కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు అందుబాటులో ఉన్న సీట్లను సద్వినియోగం చేసుకుని నైపుణ్య శిక్షణ ద్వారా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడమే ప్రభుత్వ ఐటీఐల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, జూన్ 20 (విజన్ ఆంధ్ర): ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా మల్లారి మల్లారెడ్డి గుర్తింపు పొందారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ వార్డు సభ్యులు మల్లారి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... మల్లారెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం మల్లారి మల్లారెడ్డి మాట్లాడుతూ... తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగుతూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, సొసైటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి

**- విద్యను వ్యాపారంగా మార్చొద్దు: బీఆర్ఎస్వీ**



బెల్లంపల్లి జూన్ 20 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణం, మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శు క్రవారం మండల విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. ఫీజుల నియంత్రణకు కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. దీంతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే బెల్లంపల్లి కాల్టెక్స్ ప్రాంతంలో పాత ప్రైవేట్ పాఠశాలను కొనుగోలు చేసి, "దేవి పబ్లిక్ స్కూల్" పేరును మార్చి "తవక్కల్ విద్యా సంస్థలు" పేరుతో నిర్వహిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత విద్యాసంస్థపై అధికారులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు ఆడెపు అరుణ్, ప్రధాన కార్యదర్శి బుద్దర్తి సుమంత్, కార్యదర్శి వడ్డేపల్లి నితీష్, నాయకులు బడికెల ప్రణీత్, ఎనగందుల సాయి కిరణ్, గద్దం శివ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రైతు వేదికలలో విత్తన మేళాలు

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**-మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్**



జన్నారం, జూన్ 20 (విజన్ ఆంధ్ర) : మండలంలో ని ఐదు రైతు వేదికలో విత్తన మేళాలు నిర్వహించ నున్నట్లు జన్నారం మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. శనివారం రోజున విలే కరులతో ఆయన మాట్లాడుతూ రానున్న వానాకా లం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని మండల రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను అందించే దుకు మండలంలోని పోనకల్, కలమడుగు, చింత గూడ, దేవునిగూడ, తిమ్మాపూర్ రైతు వేదికలలో ఈ నెల 23 నుండి 26 వరకు నాలుగు రోజులపా టు ప్రత్యేక విత్తన మేళాలు నిర్వహించబడతాయ ని తెలిపారు. ప్రభుత్వం బోనస్‌కు ఎంపిక చేసిన ఏడు వరి రకాలైన విత్తనాలను రైతులకు అందు బాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో విత్తన కంపెనీలు, విత్తన డిస్ట్రిబ్యూటర్లు, విత్తన డీలర్లు, ప్రభుత్వ అనుబంధ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న డీలర్లు పాల్గొని రైతులకు అవసర మైన సమాచారం అందించనున్నారని విత్తనాల ఎంపిక, సాగు కాలం, దిగుబడి సామర్థ్యం, మార్కె ట్ అవకాశాలు తదితర అంశాలపై రైతులకు వ్యవ సాయ శాఖ అధికారులు, విత్తన సంస్థల ప్రతినిధు లు అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులంద రూ తమకు సంబంధిత రైతు వేదికలో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై బోనస్ విత్తనాలపై పూర్తి సమాచారం తెలుసుకొని అవసరమైన విత్తనాలను పొందాలని సూచించారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో దేవర పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు



చేవెళ్ల, జూన్ 20 (విజన్ ఆంధ్ర) : తన జన్మదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని బీజేపీ సీనియర్ నాయకుడు, చేవెళ్ల మాజీ మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం చేవెళ్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఆయన పార్టీ నాయకులు, బంధువులతో కలిసి ప్రత్యేక దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు వైభవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. ప్రజల సేవకు మరింత అంకితభావంతో పనిచేస్తానని పాండురంగారెడ్డి తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# PRC వెంటనే ప్రకటించాలి,

# CPS రద్దు పై ప్రభుత్వం మాట నిలుపుకోవాలి



## PRTU జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి

మధిర,జూన్20(విజన్ఆంధ్ర)ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో రెండోరోజు మండలంలో సభ్యత్వ మరియు జనరల్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టినట్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, బాబురావు పేర్కొన్నారు.

రెండవ రోజు మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం సత్యనారాయణపురం వెంకటాపురం జమలాపురం రేమిడిచర్ల ఎర్రుపాలెం తదితర గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటిన కూడా ఉద్యోగుల ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎన్నికలకు ముందు పి ఆర్ సి పెండింగ్ ణూ ల ను చెల్లిస్తామని జూూ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి మాట నిలబెట్టు కోలేక ఎ ో వ ట ం శోచనీయమని పేర్కొన్నారు. PRC తక్షణమే ప్రకటించాలనిపెండింగ్ డి ఏ లు విడుదల చేయాలనిజూూ రద్దు పై ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారుహెల్త్ కార్డు విధివిధానాలుఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జంగా గురునాథరెడ్డిజిల్లా బాధ్యులు ాసంగి రెడ్డి ఎనాగరాజు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దీమదన్ మోహన్ రెడ్డి వీబాబురావు మండల బాధ్యులు + చిన్నప్ప, చీ లూఖ్య ఖ రాఘవరావు, = రామారావు, A రమేష్, ాఖ రమేష్, ణ గోపి కృష్ణ, ఎఅప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# హుస్నాబాద్ లో ముందస్తు యోగాడే

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ధర్మవీర్ యోగ శిక్షణ శిబిరం నిర్వాహకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితదేవి ఆధ్వర్యంలో స్థానిక బురుజు వద్దనున్న వ్యవసాయ కూరగాయల మార్కెట్ భవనం ముందు ముందస్తు అంతర్జాతీయ యోగ దినోత్సవం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురించి ప్రజలకు తెలియపరుస్తూ యోగస్థానాలు చేశారు. ఈ కార్యక్రమములో యోగ సాధకులు, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ ఛైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు సావుల మంజుల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేడం లింగమూర్తి, ఆకుల వెంకన్న, చిత్తారి రవీందర్, వడ్డేపల్లి వెంకట రమణ, ఎంఈఓ మనీలా మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడబోయిన రజనీ,డాక్టర్ రమాదేవి, మాజీ కాన్సిలర్లు పేరుకు భాగ్యరెడ్డి, బోజు రమ, ఎంఎండి సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# చిన్నారులచేత అక్షరాలు దిద్దించిన సర్పంచ్ మహేష్ కుమార్



పరిగి, జూన్ 20(విజన్ ఆంధ్ర ): అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదిగా అక్షరాభ్యాసం (ప్రీ-స్కూల్ విద్య) అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. విద్యతో పాటు సంస్కృతిని నేర్పించే ఈ ప్రక్రియలో భాగంగా మూడేళ్లు నిండిన పిల్లలకు ఆటపాటలతో పాటు అక్షరాలు, అంకెలు నేర్పిస్తున్నారు. గ్రామంలోని చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పరిగి మండలం జాపర్పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మహేష్ కుమార్ హాజరై చిన్నారుల చేత అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, చిన్నారులను ప్రైవేటు పాఠశాలకు పంపకుండా తమ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర శిశు సంక్షేమ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపుతున్న సందర్భంగా పిల్లలకు మంచి ఆహారం, దుస్తులు,ఆట వస్తువులు కల్పిస్తున్నందున తల్లిదండ్రులు అది గమనించి ప్రైవేట్ బడుల్లో పిల్లలను చేర్పించకుండా అంగన్వాడీ కేంద్రానికే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు భారతమ్మ, శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి, ఎఎన్ఎం లక్ష్మి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణకు కాసిపేట పంచాయతీ చర్యలు

బెల్లంపల్లి జూన్ 20 విజన్ ఆంధ్ర : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తాండూరు మండలం కాసిపేట గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రపల్లి గ్రామంలో శనివారం మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముధం వనజ-గోవర్ధన్, ఉపసర్పంచ్ బోయిని సుమలత-శ్రీనివాస్ పాల్గొని పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు. వార్డ్ సభ్యుడు కంబాల తిరుపతి, సాలిగామ సంతోష్ తదితరులు పాల్గొని గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి వ్యాధులకు ఆస్కారం లేకుండా అందరూ సహకరించాలని ప్రజలకు సూచించారు.

# బౌరంపేట్‌లో ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

**-తాగునీటి వృథా, డ్రైనేజీ సమస్యలపై చర్యలు కరవు**

**-అతివేగ వాహనాలతో ప్రమాదాలు.. స్పీడ్ బ్రేకర్లకు ప్రజల డిమాండ్**

**-పెరుగుతున్న చోరీల నేపథ్యంలో పోలీస్ గస్తీ పెంచాలని విజ్ఞప్తి**

**-ప్రజా ఆగ్రహానికి ముందే అధికారులు స్పందించాలని బీజేపీ నేతల హెచ్చరిక**





బౌరంపేట్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ ప్రాంతంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో వివిధ శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ బౌరంపేట్ డివిజన్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి విమర్శించారు. మున్సిపల్, వాటర్ బోర్డు, విద్యుత్, పోలీస్ శాఖల మధ్య సమన్వయం లోపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ లీకేజీలు, మంచినీటి పైపుల పగుళ్ల కారణంగా వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతూ శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గత కొన్ని నెలలుగా బీజేపీ నాయకులు ఈ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని పేర్కొన్నారు. బౌరంపేట్ మూడు తోవ్వల జంక్షన్‌లోని టీ టైమ్ సమీపంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు గుంత తవ్వారని తెలిపారు. ఆ ప్రాంతంలో ఉన్న పచ్చని చెట్లను తొలగించకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని సంబంధిత ఏఈని కోరినట్లు చెప్పారు. అయితే ప్రస్తుతం అదే ప్రాంతంలో వాటర్ లైన్ దెబ్బతిని రోజూ భారీగా తాగునీరు వృథా అవుతోందని, రోడ్డు మీదకు నీరు రాకపోవడంతో అధికారులు గుర్తించకపోవడం విచారకరమన్నారు. నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇలాంటి వృథాను నివారించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉందన్నారు. ఇక గ్రామంలో ఇటీవల చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ రాత్రి గస్తీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాలని సూచించారు. బౌరంపేట్‌లో రహదారులు మెరుగుపడిన తర్వాత వాహనాలు అతివేగంగా దూసుకెళ్తుండటంతో ప్రమాదాలు పెరిగాయని కృష్ణారెడ్డి తెలిపారు. గత రెండేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారని పేర్కొన్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లడం, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం కూడా భయాందోళనలకు గురిచేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం సమీపం, ప్రభుత్వ పాఠశాల వద్ద, చెరువు రహదారి, ఇందిరమ్మ కాలనీ జంక్షన్, మల్లన్నగుడి మార్కెట్ ప్రాంతంతో పాటు అవసరమైన ఇతర ప్రదేశాల్లో తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఇకనైనా చొరవ చూపి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కోరారు. ప్రజా ఆగ్రహానికి గురికాకముందే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బౌరంపేట్ ప్రజలకు ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## రబీంద్రలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ముథోల్:20జూన్:విజన్ ఆంధ్ర : ముథోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు తడాసనం, కటి చక్రాసనం, భుజంగాసనం, పవన ముక్తాసనం, వజ్రాసనం తో పాటు సూర్య నమస్కారాలను నేర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. యోగా అనేది శారీరక మానసిక వికాసానికి ఔషధం లాంటిదని అన్నారు. యోగ సర్వాంగీన వికాసానికి తోడ్పడుతుందని యోగ ద్వారా రోగాలను పంతం చేయొచ్చని తెలిపారు. యోగ భారతదేశంలో ప్రపంచానికి అందించిన ఔషధం అని పేర్కొన్నారు. యోగాలో మా పాఠశాల నుండి విద్యార్థులు రాణిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు ఉప్పు రవీందర్, పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కోసం

## నేడు విద్యుత్ నిలిపివేత

చేవెళ్ల, జూన్ 20 (విజన్ ఆంధ్ర) : విద్యుత్ శాఖ చేపట్టే నిర్వహణ పనులకు వినియోగదారులు సహకరించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి అని టీజీఎస్పీడీసీఎల్ చేవెళ్ల ఏఈ కోరారు. చేవెళ్ల 33 కేవీ సబ్‌స్టేషన్‌తో పాటు కందవాడ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నేడు (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఆయన శనివారం తెలిపారు. విద్యుత్ లైన్లకు ఆనుకుని పెరిగిన చెట్ల కొమ్మల తొలగింపు, సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, నిర్వహణ కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పనులను సురక్షితంగా పూర్తి చేయడంతో పాటు విద్యుత్ వ్యవస్థను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చేవెళ్ల 33 కేవీ సబ్‌స్టేషన్, కందవాడ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక అసౌకర్యాన్ని సహించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. నిర్వహణ పనులు పూర్తైన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ తెలిపారు.

# అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన

**- న్యూమాటిక్ ప్లాంటర్‌తో విత్తనాల విత్తకం ప్రదర్శన**



బెల్లంపల్లి, జూన్ 20 విజన్ ఆంధ్ర : కన్నెపల్లి మండలం పొలంపల్లి గ్రామంలో రైతు మొగిలి పొలంలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బెల్లంపల్లి ఆధ్వర్యంలో శనివారం అధిక సాంద్రత పత్తి సాగులో న్యూమాటిక్ ప్లాంటర్‌తో విత్తనాల విత్తకం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే పంట ఉత్పత్తి శాస్త్రవేత్త డా. ఎన్. మహేష్ మాట్లాడుతూ, అధిక సాంద్రత పత్తి సాగు ద్వారా నీరు, ఎరువుల సమర్థ వినియోగంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వ్యవసాయ కూలీల కొరత నేపథ్యంలో యాంత్రీకరణను రైతులు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. న్యూమాటిక్ ప్లాంటర్‌తో ఎకరం విస్తీర్ణంలో విత్తనాల విత్తకం కేవలం 50 నిమిషాల్లో పూర్తవుతుందని, సమయం, శ్రమ, ఖర్చు గణనీయంగా తగ్గుతాయని వివరించారు. అధిక సాంద్రత సాగుకు అనువైన హైబ్రిడ్లు, వరుసల–మొక్కల మధ్య దూరం, సమతుల్య ఎరువుల వినియోగం, నేల సారాన్ని పెంపొందించే చర్యలు, సమగ్ర పంట యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్, జాన్ డీర్ కంపెనీ ప్రతినిధులు, కేవీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పుస్తకాల పేరిట దోపిడీ..!

**- వాళ్లు చెప్పిన చోటే కొనాలంటూ**

**- సెయింట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం హుకుం**



దౌల్తాబాద్,జూన్ 20(విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని హైమదనగర్ గ్రామంలో ఉన్న సెయింట్ ఆన్స్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతోందని పలువురు తల్లిదండ్రులు ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం సూచించిన దుకాణంలోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని వాట్సాప్ గ్రూపుల ద్వారా తల్లిదండ్రులకు ఆదేశాలు జారీ చేసినట్లు వారు పేర్కొన్నారు. పుస్తకాలు ఎక్కడైనా కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ ఉన్నప్పటికీ, యాజమాన్యం సూచించిన చోటే కొనాలని ఒత్తిడి తెస్తున్నారని తల్లిదండ్రులు వాపోయారు. అవసరం ఉన్నా లేకున్నా పాఠశాల నిర్ణయించిన అన్ని పుస్తకాలు తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల వివరాల ప్రకారం ఎల్‌కేజీ విద్యార్థులకు పుస్తకాల సెట్ ధర రూ.2,585 ఉండగా, ఐదో తరగతి విద్యార్థులకు రూ.4,391 వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇదే కాకుండా నోట్‌బుక్స్, యూనిఫారాలు కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా భారీ మొత్తాలు వసూలు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు.

ఇదిలా ఉండగా, పాఠశాల సూచించిన దుకాణం ఇంటి నంబర్ కూడా లేని భవనంలో నడుస్తోందని, ట్రేడ్ లైసెన్స్ లేకుండానే పుస్తకాలు, యూనిఫారాల విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, ఆ దుకాణం ఎక్కడ ఉందో తమకు తెలియదని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల పేరుతో తల్లిదండ్రుల శ్రమార్జిత ధనాన్ని దోచుకుంటున్న వారిపై విద్యాశాఖ, రెవెన్యూ మరియు స్థానిక సంస్థల అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యం అమలు చేస్తున్న విధానాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాళ్లు చెప్పిన చోటే కొనాలి.. అడిగినంత ఇవ్వాలి

పాఠశాల యాజమాన్యం నిర్ణయించిన దుకాణంలోనే పుస్తకాలు, యూనిఫారాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మార్కెట్లో తక్కువ ధరలకు లభించే అవకాశం ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయాలు లేకుండా ఒకే చోట కొనుగోలు చేయాల్సి రావడం వల్ల వేల రూపాయల అదనపు భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి

**-గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాకలి అనిల్**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బిచ్చల్ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న తీవ్రమైన ఉపాధ్యాయుల కొరతను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందించారు..

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాకలి అనిల్ శనివారం డీఈఓకు పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొడంగల్ నియోజకవర్గం లోని దౌల్తాబాద్ మండలం బిచ్చల్ గ్రామం పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు తో సహా అనేక ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు.పాఠశాలల్లో అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయులు లేకపోవడంతో ఒకే ఉపాధ్యాయుడు రెండు మూడు



తరగతులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కొన్నిచోట్ల కీలక సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో అధిక శాతం మంది పేద, మధ్యతరగతి మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన కుటుంబాల పిల్లలు. వీరికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే ఉపాధ్యాయుల కొరత కారణంగా బోధన తరగతులు సక్రమంగా జరగకపోవడం, పాఠ్యాంశాలు పూర్తి కాకపోవడం, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు దెబ్బతినడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా పదో తరగతి మరియు ఉన్నత తరగతుల విద్యార్థులు పోటీ పరీక్షలు, వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో తగిన బోధన అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, విద్యా ప్రమాణాలను పెంచాలని ప్రకటిస్తున్నప్పటికీ, మరోవైపు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం ఆందోళనకరమైన విషయం అని తెలిపారు.ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ ట్యూషన్లపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతోంది.బిచ్చల్ గ్రామం పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అవసరమైతే అదనపు ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమించాలని, విద్యార్థుల విద్యకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా విద్యాశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కమిటీ దీప, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సమావేశం

### - సిడిపివో ను సన్మానించిన సిబ్బంది



ముధోల్: 20జూన్:విజన్ ఆంధ్ర : ముధోల్ ఐసిడిఎస్ కార్యాలయ సీడీపీవో యం.రాజశ్రీ ఇటీవల ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ సీడిపిఓగా పనిచేసిన సరోజిని నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. బైంసాలో సీడిపివోగా విధులు నిర్వహించిన యం.రాజశ్రీ ముధోల్ సీడిపివోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. శనివారం ముధోల్ ఐసీడీఎస్ పరిధిలోని బాసర,ముధోల్, లోకేశ్వరం, తానూరు మండలాల టీచర్లకు ఆయాలకు ప్రాజెక్టు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా సీడీపీవో రాజశ్రీ బాధ్యతలు చేపట్టడంతో సూపర్వైజర్లు,టీచర్లు, ఆయా లు ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించారు. అనంతరం సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన భోదనను అందించాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టికాహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. అంగన్వాడిల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు నికిత, మీనా,ఉమా, సలోఖ్య తోపాటు టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



# తాండూరులో ప్రైవేట్ స్కూళ్లో ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

**--బీఆర్ఎస్వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు.**

**--సమస్యలపై ఎం ఈ ఓ కు వినతి పత్రం అందజేత.**

తాండూరు జున్ 20 (విజన్ ఆంధ్ర) తాండూరు లొ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు దొపిడీ పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు తాండూరు ఎం ఈ ఓ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా

విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేవని ఆరోపించారు. పేద మధ్య తరగతి తల్లిదండ్రులపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఫీజుల భారం మోపుతున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్లు, ఇతర పేర్లతో అదనపు వసూళ్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాండూరు మండల ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, ల్యాబ్‌లు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ప్రైవేట్ స్కూల్ ఫీజులపై తక్షణ తనిఖీలు చేసి, అధిక ఫీజులు నియంత్రించాలని, అదనంగా వసూలు చేసిన ఫీజులు తిరిగి తల్లిదండ్రులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడుల్లో వెంటనే మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. తక్షణ చర్యలు తీసుకోనిచో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీఆర్ఎస్వి తాండూరు మండల కమిటీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు, వినోద్ కుమార్, కొర్ర సందీప్ నాయక్, షోహెబ్, భాను, మజార్, తోఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ ఎప్పుడూ... రాజమార్గమే! రాజీమార్గంతో వివాదాలకు దూరం

**: అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల**

భూపాలపల్లి జిల్లా జూన్ 20 (విజన్ ఆంధ్ర) : జిల్లా కోర్టుల్లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ రాజీమార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి.అఖిల అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడారు. చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీపడి కేసుల్లో నుంచి బయటపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ గారు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ గారు, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు గారు, కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ గారు, ఏ.పి.పి ప్రదీప్ గారు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ, సి.ఐ లు, ఎస్.ఐ లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.




# రాజీవ్ రహదారి విస్తరణకు వేగం

**తూంకుంటలో నిర్మాణాల కూల్చివేత ప్రారంభం**

**- సికింద్రాబాద్--శామీర్‌పేట్ మార్గం అభివృద్ధి పనులు శరవేగంగా**

**- భూ నిర్వాసితులకు ఇప్పటికే నష్టపరిహారం చెల్లింపు**

**- మూడు నెలల గడువు అనంతరం స్థలాన్ని హెచ్ఎండీఏకు అప్పగింత**

**- పంచనామా పూర్తి చేసి ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం**



కుత్బుల్లాపూర్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట్ వరకు చేపడుతున్న రాజీవ్ రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా తూంకుంట ప్రాంతంలో భూసేకరణ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఇప్పటికే భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయగా, వారి విజ్ఞప్తి మేరకు నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు మూడు నెలల గడువు కల్పించారు. గడువు ముగియడంతో ఎస్‌డీసీఎల్ అధికారులు సేకరించిన భూమికి పంచనామా నిర్వహించి, జూన్ 6న హెచ్ఎండీఏ అధికారులకు అధికారికంగా అప్పగించారు. ఈ నేపథ్యంలో శనివారం ఎస్‌డీసీఎల్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మాలతి ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ అధికారులు తూంకుంటలో ఉన్న నిర్మాణాల కూల్చివేత పనులను ప్రారంభించారు. రహదారి విస్తరణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ సర్వేయర్ వినయ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాఘువ, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఇంజనీర్ సంపత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కులవృత్తులను కాపాడకపోతే లక్షలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడుతుంది

**-ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలి.**

**-పావుల వడ్డీ రుణాలు, ఆధునిక పనిముట్లు అందించాలి.**

**-ప్రతి జిల్లాలో వృత్తిదారుల అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి.**

**-జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్.**



తాండూరు, జున్ 20 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో బీసీ కులాల సాంప్రదాయ వృత్తులు రోజు రోజుకు కనుమరుగవుతుండడం అత్యంత ఆందోళనకరమని, వాటిని పరిరక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు మరియు తాండూరు నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి విమర్శించారు. ఎన్నికల సమయంలో బీసీల అభ్యున్నతి, వృత్తుల అభివృద్ధి, స్వయం ఉపాధికి పెద్దపీట వేస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. మంగలి, చాకలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, వడ్డెర, స్వర్ణకారులు, దర్జీలు, ఉప్పర,బోయ, గౌడలు, నేతకారులు, కుర్మలు, మత్స్యకారులు, తదితర బీసీ వృత్తిదారులు ఆధునిక యుగంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, వారి వృత్తులను ఆధునికీకరించే దిశగా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించక పోవడం అత్యంత బాధాకరమన్నారు.బీసీల అభివృద్ధి అంటే కేవలం సంక్షేమ పథకాల ప్రకటనలు చేయడం కాదని, సాంప్రదాయ వృత్తులకు ఆధునిక సాంకేతికతను అందించడం, తక్కువ వడ్డీ రుణాలు, ఆధునిక పనిముట్లు, ఉచిత నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రభుత్వ కొనుగోళ్లలో ప్రాధాన్యత, ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు వంటి చర్యలు చేపట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బీసీ వృత్తిదారులు వెన్నెముకగా నిలుస్తున్నప్పటికీ, వారి జీవనోపాధిని రక్షించే విషయంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు, అదే బీసీల జీవనోపాధిని కాపాడే నిర్ణయాలను ఆలస్యం చేయడం సమంజసం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ సాంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ప్రత్యేక విధానాన్ని ప్రకటించి, ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లాలో బీసీ వృత్తిదారుల అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి కల్పించే సమగ్ర కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.



## డంప్ యార్డ్ స్థలం కేటాయించాలని ఎంఆర్ఓకు వినతిపత్రం

### - సర్పంచ్ రాంరెడ్డి ఎంఆర్ఓకు వినతిపత్రం

చౌటకూర్, జూన్ 20 (విజన్ ఆంధ్ర ):- మండల కేంద్రంలోని గ్రామానికి డంప్ యార్డ్ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎంఆర్ఓ కిష్టయ్యకు గ్రామ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న చెత్త సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు డంప్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి కేటాయించాలని వారు కోరారు. డంప్ యార్డ్ ఏర్పాటు వల్ల గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ప్రజారోగ్య సమస్యలు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి మరియు పారిశుద్ధ్య నిర్వహణకు డంప్ యార్డ్ ఎంతో అవసరమని ప్రతినిధులు ఎంఆర్ఓ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంఆర్ఓ కిష్టయ్య హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించిన వారిలో డీటీ అనుదీప్, సర్పంచ్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ రామాగౌడ్, గ్రామ అధ్యక్షుడు వరకల రమేష్, రాజేశ్వర్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజుల వసూళ్ళలను నియంత్రించాలి:

### -బిఆర్ఎస్వీ నియేజకవర్గ కన్వీనర్ పెద్దగొల్ల శ్రీహరి

సదాశివపేట్ : విజన్ ఆంధ్ర : భారత రాష్ట సమితి విద్యార్థి విభాగం రాష్ట అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ అదేశునసారం, సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రభాకర్ అన్న సూచనలతో, బి ఆర్ఎస్వి సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పెద్దగొల్ల శ్రీహరి, సదాశివపేట పట్టణ దీ=ూఎ అధ్యక్షులు రోషన్ ఆద్వర్యంలో స్థానిక మండల విద్యాధికారి కి సదాశివపేట పట్టణ మరియు మండలలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యలు విద్యార్థుల తల్లితండ్రులనుండి అధికఫీజులు వసూలు చేయడన్ని అరికట్టాలని, అదేవిధంగా విద్యార్థులకు నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు, ట్యూషన్ ఫీజుల రూపంలో వేదించడాన్ని నీరోదించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి మండల అద్యక్ష, కార్యదర్శి, ఉపాద్యక్షులు, పాండు నాయక్, అక్షయ్, నవీన్, ,యువత అద్యక్షులు నరేష్ గౌడ్ , నాయకులు కాదర్, అహ్మద్, శంకర్, అభిలాష్ లు పాల్గొన్నారు..

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత

దౌల్తాబాద్,జూన్ 20 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సౌకర్యార్థం మండల కేంద్రానికి గట్టు అంజలి శనివారం అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్‌ను అందజేశారు. చిన్నారులు ఇబ్బందులు పడకుండా, వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ప్రతిభ మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమం కోసం ముందుకు వచ్చి అవసరమైన వస్తువులను అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సేవలకు తోడ్పాటుగా సమాజంలోని దాతలు, ప్రజాప్రతినిధులు, యువత సహకారం అందిస్తే అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి మరింత దోహదపడుతుందన్నారు. గట్టు అంజలి చేసిన సేవా కార్యక్రమాన్ని కేంద్ర సిబ్బంది, తల్లిదండ్రులు ప్రశంసించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ తమ



వంతు సహకారం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, స్థానికులు పాల్గొన్నారు.

## వరి కొయ్యకాళ్లు కాలుస్తూ రైతు మృతి

దౌల్తాబాద్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని ముబారాస్‌పూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పొలంలో వరి కొయ్యకాళ్లు (వరి అవశేషాలు) కాలుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి రైతు పెద్ద మాతరి నర్సయ్య (66) మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, నర్సయ్య తన వ్యవసాయ భూమిలో వరి కొయ్యకాళ్లను తొలగించే క్రమంలో వాటికి నిప్పంటించారు. అయితే ఒక్కసారిగా గాలి వేగంగా వీయడంతో మంటలు అదుపు తప్పి చుట్టుపక్కల ప్రాంతానికి వ్యాపించాయి. మంటల మధ్య చిక్కుకున్న నర్సయ్య బయటకు రావడానికి ప్రయత్నించినప్పటికీ తీవ్రంగా కాలిన గాయాలకు గురయ్యాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అప్పటికే నర్సయ్య తీవ్రంగా గాయపడగా, ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వ్యవసాయ పనుల్లో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఎండాకాలంలో లేదా గాలులు ఎక్కువగా వీచే సమయంలో పొలాల్లో మంటలు వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మరిపెడ బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

### - వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. కల్పన..



మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. కల్పన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ.. మరిపెడలో విద్యనభ్యసిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఓసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐ మరియు ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ప్రస్తుతం వసతి గృహంలో 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని,ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. కల్పనను 99483 22446, 63052 08131 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి..

### - రైతులకు నేరుగా ఎరువులు అందించాలి...

### - మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య..

బెల్లంపల్లి జూన్ 20 విజన్ ఆంధ్ర : రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయమని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కేంద్ర కోటా పేరుతో చేతులు దులుపుకోవడం సరికాదని పేర్కొన్నారు.

శనివారం బెల్లంపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులకు చివరి గింజ వరకు పంట కొనుగోలు చేసి బోనస్ అందిస్తామని, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రస్తుతం రైతులు పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి భారీ సాగునీటి



ప్రాజెక్టులు, వేలాది కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు అండగా నిలిచామని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుకు భరోసా కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

ప్రస్తుతం రైతుబంధు అమలులో జాప్యం, రైతు బీమా నిర్లక్ష్యం, ఎరువుల కొరత, పంటల కొనుగోళ్లలో ఆలస్యం వంటి కారణాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతు వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఎరువుల కొనుగోలు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు శాపంగా మారిందని దుర్గం చిన్నయ్య విమర్శించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా యాప్ ద్వారా నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి తీసుకురావడం దురదృష్టకరమన్నారు. యాప్ సక్రమంగా పనిచేయకపోవడంతో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని, మరోవైపు అధికార పార్టీ కార్యకర్తలకే ఎరువుల పంపిణీ జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగా ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు నేరుగా ఎరువులు విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతు ఖాతాలో ఎలాంటి వివక్ష లేకుండా రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను అర్హులు, అనర్హులుగా విభజించడం సరికాదని, సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసా పంపిణీలో పారదర్శకత పాటించి, ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసి, ఎన్నికల హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డికి స్వాగతం పలికిన టిడిపి బీసీ సెల్ నేత



తిరుపతి, జూన్ 20 : తిరుమల శ్రీవారి దర్శనార్థం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, టిడిపి నేతలకు ఏర్పేడులో శనివారం టిడిపి బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి, బి.ఎం.ఆర్ ట్రావెల్స్ అధినేత బొదుగు మునిరాజ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శ్రీవారికి మొక్కులు చెల్లించేందుకు స్వగ్రామమైన ఊరందురు నుండి ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, తమ అనుచరులతో పార్టీ నాయకులు కార్యకర్తలతో కాలినడకన తిరుమల కు బయలుదేరారు. మార్గమధ్యంలో ఏర్పేడు మండల కేంద్రంలో బీసీ సెల్ నేత బొదుగు మునిరాజా యాదవ్ తో పాటు తిరుపతి పార్లమెంట్ టిడిపి కార్యదర్శి గాలి కృష్ణవేణి, మండల టిడిపి నాయకులు కేశినేని సుబ్రహ్మణ్యం, కేకే రమణ, గుణ యాదవ్, రాయపునేని రవి నాయుడు, టీడీపీ యూనిట్ ఇంచార్జిలు, పార్టీ కార్యకర్తలు శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆమె ప్రయాణంలో ఎక్కడ ఆటంకాలు కలగకుండా విజయవంతంగా స్వామివారి దర్శనం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ముని రాజా యాదవ్ తెలిపారు.

# దౌల్తాబాద్ మండలంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ

దౌల్తాబాద్ జూన్ 20 (విజన్ ఆంధ్ర) : దౌల్తాబాద్ మండలం, లో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొడంగల్ ఇన్‌చార్జ్ నీలి జనార్దన్ తెలంగాణ రక్షణ సేన జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రక్షణ సేన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, మైపాల్, గోపాల్, బాలరాజ్ గౌడ్, బలప్ప తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే గ్రామ యువకులు, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్షరాల ప్రపంచంలోకి అడుగుపెట్టిన చిన్నారులు

**-మాచిన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సందడిగా అక్షరాభ్యాసం**

దౌల్తాబాద్,జూన్ 20 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని మాచిన్‌పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది విద్యేనని, చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో చేరిన చిన్నారులకు ఉపాధ్యాయులు అక్షరాల పరిచయం చేయగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ప్రమీల, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, వార్డు సభ్యులు శివలింగం, ప్రశాంత్, తుమ్మల కోటి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో భద్రతా చైతన్యం పెంపొందించడమే లక్ష్యం

**-రక్షణ నేత్రం - సురక్ష మిత్ర కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్**



తాండూరు, జూన్ 20 (విజన్ ఆంధ్ర): యువతలో భద్రతా చైతన్యం పెంపొందించడమే లక్ష్యం అని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన రక్షణ నేత్రం -- సురక్ష మిత్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిబంధనలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ సూచించారు. రక్షణ నేత్రం, సురక్ష మిత్ర కార్యక్రమాల ద్వారా యువతలో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, పలువురు కౌన్సిలర్ లు, మున్సిపల్ కమీషనర్ రాజేష్ రెడ్డి, తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, పట్టణ సీఐ పరమేష్, ఎస్ఐలు విట్టల్ రెడ్డి, సుమన్ అలీ, వినోద్ రాథోడ్, ప్రశాంత్ వర్ధన్, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్షరమే ఆదివాసి ఆయుధం బడి బాట పట్టాల్సిందే....

**- ఆశ్రమ పాఠశాలలు తెరిచినా పిల్లలను బడికి పంపకపోవడం విచారకరం**

**-తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్**



ఉట్నూర్, జూన్ 20, (విజన్ ఆంధ్ర) : తరతరాలుగా అడవిని నమ్ముకుని, అమాయకత్వంతో మనం కోల్పోయిన హక్కులను సాధించుకోవడానికి, రాబోయే తరాల భవిష్యత్తును మార్చడానికి "విద్య" ఒక్కటే ఏకైక మార్గమని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. విద్యావంతుడైన ఆదివాసి బిడ్డ మాత్రమే తమ హక్కుల కోసం, ఉనికి కోసం ప్రశ్నించగలడని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలు పునఃప్రారంభమై అనేక రోజులు గడిచినా ఇంకా పలువురు ఆదివాసి పిల్లలు పాఠశాలలకు వెళ్లకుండా ఇళ్ల వద్దనే ఉండిపోవడం అత్యంత బాధాకరం, ఆందోళనకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్య యొక్క విలువను గుర్తించకపోతే ఆదివాసి సమాజ ఉనికికే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. మన జల్ జంగల్ జమీన్ హక్కులను కాపాడుకోవాలన్నా, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవాలన్నా మన పిల్లలు చదువుకోవాల్సిందేనని అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లు వంటి ఉన్నత స్థానాలకు ఆదివాసి విద్యార్థులు చేరినప్పుడే సమాజానికి నిజమైన గుర్తింపు, గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను ఇంట్లోనే ఉంచడం అంటే వారి భవిష్యత్తును చీకట్లోకి నెట్టడమేనని ఆయన అన్నారు. "చదువు లేని సమాజం వెనుకబడిపోతుంది. మన పిల్లలను బడికి పంపడం మన హక్కు మాత్రమే కాదు, మన సామాజిక బాధ్యత కూడా" అని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి విన్నపం ఆశ్రమ పాఠశాలల్లో కనీస వసతులు, నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల కొరతను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చౌటకూర్ ఎం.పీ.పీ. పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ

**- ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా. విశ్వనాథ్ రాజు,**

**- ఎం.పీ.పీ. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డా. విశ్వనాథ్ రాజు శాలువతో సత్కరించడం**



చౌటకూర్, జూన్ 20 విజన్ ఆంధ్ర :- చౌటకూర్ మండల కేంద్రంలోని ఎం.పీ.పీ. పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా. విశ్వనాథ్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డా. వై. రాఘవేంద్రరావు హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. విశ్వనాథ్ రాజు మాట్లాడుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను, తనకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని పేర్కొంటూ, విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. డా. వై. రాఘవేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీ వి. రజనీష్, ప్రధానోపాధ్యాయులు సుభాష్ బాబు రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో

# ఘనంగా యోగా దినోత్సవం



బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 20(విజన్ ఆంధ్ర ) : బూర్గంపాడు: జూన్ 20 : బూర్గంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాసనాలు, వాటి ప్రయోజనాలపై సర్పంచ్ మంథా నాగరాజు, ఎంఈఓ యదుసింహరాజు అవగాహన కల్పించారు. శారీరక, మానసిక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శైలజ దేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిట్స్ పాఠశాల సమీపంలో జోరుగా పాఠ్య పుస్తకాలు అమ్మకాలు

భూపాలపల్లి జిల్లా జూన్ 20 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో బిట్స్ ప్రైవేట్ పాఠశాల సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ విక్రయాలు చేస్తున్న బిట్స్ పాఠశాల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన. జిల్లా కేంద్రంలో బిట్స్ పాఠశాల యాజమాన్యం సమీపంలో ఒక బిల్డింగ్ ను అద్దెకు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు విక్రయిస్తున్నారు వెంటనే పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలంటూ నిరసనలు చేశారు ఈ సందర్భంగా సాతకు ప్రవీణ్ మాట్లాడుతు బిట్స్ యాజమాన్యం పై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి పాఠ్యపుస్తకాలను సీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ చేయడం తో విద్యాశాఖ అధికారులు వచ్చి యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## -ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్ బీ గుల్షన్



కొడంగల్, జూన్ 20(విజన్ ఆంధ్ర ):సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్ బీ గుల్షన్ అన్నారు . శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ... కొడంగల్ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేశామంటున్నా కొడంగల్ లో అభివృద్ధి ఎందుకు జరగడం లేదన్నారు. గత 9 నెలల క్రితం అభివృద్ధి పేరుతో అంబేద్కర్ చౌరస్తా లో బస్టాండ్ ముందు చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించకుండా దబ్బాలు తొలగించడంతో వ్యాపారాలు రోడ్డున పడ్డారని ఆరోపించారు. అదే విధంగా రోడ్డ విస్తరణలో భాగంగా మత స్థలాలు దర్గా, ఆశుర్ ఖానా, స్మశాన వాటికల ప్రహరీలు తొలగించరన్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివరించగా.. పునర్ నిర్మాణానికి సీఎం హామీ ఇచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. అభివృద్ధి పనులను వెంగవంతంగా చేపట్టాలని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు జరుగుతున్నా కొడంగల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల్లో వేగం లేదన్నారు . మైనారిటీ లను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని,వారి అభివృద్ధికి చేసిందేమి లేదన్నారు. వారం రోజుల్లో యథా స్థానంలో మత స్థలాల పునర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఎంఐఎం ఆధ్వర్యంలో నిరసనలు కార్యక్రమాలు చేస్తామన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

సాయి అనురాగ్ కాలనీలో కాంగ్రెస్

# ఎస్సీ కార్యాలయం ప్రారంభం

**ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు వారధిగా మారాలి: కొలన్ హన్మంత్ రెడ్డి**



బాచుపల్లి, జూన్ 20 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ (రాజ) కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యాలయాలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేస్తూ కార్యాలయాలు ప్రజలకు వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతంతో పాటు సామాజిక న్యాయం, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాలు, కాలనీల స్థాయిలో ప్రజా సమస్యలను సేకరించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్ధన్ రావు, శంకర్రావు, కిరణ్, భాష, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తన శుద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలి

**-వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త, అధిపతి ఆకుల దినేష్**



ముధోల్:జూన్ 20:విజన్ ఆంధ్ర : రైతులు విత్తన శుద్ధికి ప్రాధాన్యతను ఇవ్వాలని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త, అధిపతి ఆకుల దినేష్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లో ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వల్ల ఆలస్యంగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయని సోయా చిక్కుడు, కంది సాగు చేపట్టే రైతులు సలహా సూచనలు పాటించాలని అన్నారు. నిర్మల్ జిల్లాలో 3- 5 సెంటీమీటర్ల వర్షపాతం ఆయా మండలాల్లో నమోదయిందని, ఎల్ నినో ప్రభావం వల్ల అధిక వర్షపాతం లేదా లోటు వర్షపాతంతో సోయచిక్కుడు, కంది పంటలలో మొలకల శాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో రైతులు విత్తన శుద్ధి చేయడం వల్ల నేల ద్వారా వ్యాపించతెగుళ్ల నివారించడంతోపాటు మొక్కలు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. మొలక దశలోనే మొక్కలు బలంగా ఎదిగి వర్షాల నిశ్చిత పరిస్థితులను తట్టుకునే శక్తి పొందుతాయని అన్నారు. విత్తన శుద్ధి చేసిన విత్తనాలు సమానంగా మొలకెత్తడంతో పాటు ఆరోగ్యకరమైన మొక్కల సంఖ్య, దిగుబడును మెరుగుపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. రైతులు విత్తనశుద్ధిలో కింది పద్ధతులను పాటించినట్లయితే మంచి ఫలితాలను సాధించవచ్చు అని శాస్త్రవేత్త ఆకుల దినేష్ సూచించారు.

లిసోయా చిక్కుడులో విత్తన శుద్ధి :

సోయా చిక్కుడులో తెగుల నుండి రక్షణ, అధిక దిగుబడి కి తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలన్నారు. ముందుగా ప్రతి కిలో విత్తనానికి 1 మి.లి పెన్ఫ్లూఫెన్ 13.28% డబ్ల్యూ/డబ్ల్యూం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 13.28% డబ్ల్యూ డబ్ల్యూ లేదా 2 గ్రాముల థైరమ్ (75 డబ్ల్యు.పి) లేదా 1 గ్రాము కార్బండిజమ్ (50% డబ్ల్యు.పి) లేదా 2 గ్రాముల థియోఫానేట్ మిథైల్ 45% (o) పైరాక్లోస్ట్రోబిన్ 5% ఎఫ్.ఎస్. లేదా 1.5 గ్రాముల కార్బాక్సిన్ 37.5% (o) థైరమ్ 37.5% డి.ఎస్. లేదా 1.5 మి.లి. ఇమిడాక్లోప్రిడ్ (గౌచో 600 ఎఫ్.యస్) తో విత్తన శుద్ధి చేయాలి. చివరిగా విత్తే గంట ముందు ప్రతి 10 కిలోల విత్తనానికి 200 గ్రాముల బ్రాడిరైజోబియం జపానికం కల్చరును నీరు, జిగురుతో కలిపి విత్తన శుద్ధి చేయాలి. విత్తే దూరం నల్లరేగడి భూముల్లో 45x5-10 సెం.మీ., తేలిక భూముల్లో 30x10 సెం.మీ ఉండేలా విత్తుకోవాలి.

లికంది పంటలో విత్తనశుద్ధి:లి

మెరుగైన విత్తనాలకు థైరామ్ (లేదా) కాప్టాన్ ఒక కిలో విత్తనానికి 3 గ్రాముల చొప్పున పట్టించాలి. ఆ తర్వాత విత్తుకోవాలి. విత్తే ముందు, 200 నుండి 400 గ్రాముల రైజోబియంను ఒక కిలో విత్తనానికి కలిపి విత్తుకోవాలి. ఖరీఫ్‌లో నల్లరేగడి భూముల్లో సాళ్లకు సాళ్లకు మధ్య 150 లేదా 180 సెం.మీ., ఎర్ర చల్క భూముల్లో సాళ్లకు సాళ్లకు మధ్య 90 లేదా 120 సెం.మీ. మొక్కకు మొక్కకు మధ్య 20 సెంటీమీటర్ల ఉండేలా విత్తుకోవాలి

## మహనీయుడి త్యాగాన్ని, కృషిని స్మరించుకున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ జాతిపిత, స్వరాష్ట్ర స్వాప్నికులు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి త్యాగాన్ని, కృషిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసలుగా ఆయన జీవితాన్ని గడిపారని గుర్తు చేసుకున్నారు. ఆ మహనీయుడి త్యాగాన్ని తెలంగాణ సమాజం, ప్రజా ప్రభుత్వం సదా గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఆ మహనీయుడి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు కోసం ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడాన్ని జయశంకర్ సార్ వ్యతిరేకించారని తెలిపారు. ఏపీలో విలీనంతో జరిగిన అన్యాయాన్ని ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనదేనని కొనియాడారు.

## డీఏపీ పంపిణీలో అవకతవకలు..

### - పీఏసీఎస్ సీఈఓకు షోకాజ్ నోటీసు

చౌటకూర్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): పుల్కల్ మండలంలోని పుల్కల్ పీఏసీఎస్‌లో డీఏపీ ఎరువుల పంపిణీలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో సీఈఓ నాగయ్యకు వ్యవసాయ శాఖ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రైతులకు దక్కాల్సిన ఎరువులను నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ చేశారనే ఆరోపణలపై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ నోటీసుపై మూడు రోజుల్లోగా రాతపూర్వక వివరణ ఇవ్వాలని జోగిపేట ఏడీఏ రమాదేవి ఆదేశించారు. రైతులకు ఎకరానికి ఒకటి లేదా రెండు డీఏపీ బస్తాలు మాత్రమే ఇవ్వాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, పీఏసీఎస్ చైర్మన్‌కు 50 బస్తాలు, అటెండర్ భాస్కర్‌కు 25 బస్తాలు కేటాయించినట్లు రైతులు ఫిర్యాదు చేశారు.రైతుల ఫిర్యాదుల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత పీఏసీఎస్ కేంద్రం లైసెన్స్‌ను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని ఏడీఏ రమాదేవి హెచ్చరించారు. సీఈఓపై తదుపరి చర్యలు జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉంటాయని తెలిపారు. ఈ విచారణలో పుల్కల్ వ్యవసాయ అధికారి చైతన్య కూడా పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత

### - రూ. 30వేల కోట్ల నిధులు విద్యాశాఖకు కేటాయించడం పట్ల హర్షం..... బండి రమేష్



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 20 : రూ. 30వేల కోట్ల నిధులు విద్యాశాఖకు కేటాయించడం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతని ఇస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బాలానగర్ మండల పరిధిలోని బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా రేణుక, స్ఫూర్తి, విగ్నేష్ లకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గుర్తింపు గౌరవం విద్య ద్వారానే లభిస్తాయని పేర్కొన్నారు .అందరు విద్యార్థులు విజయమే లక్ష్యంగా విద్యలో పోటీపడి చదవాలన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, సుధాకర్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్, రవి గౌడ్, నరసింహులు, రాజేష్, గోపాల్ చౌదరి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## 37 45వ డివిజన్ లో డ్రైనేజ్ పనులు త్వరగా పూర్తిచేయాలి

### వన్ టౌన్ కార్యదర్శి షేక్. నాగుల్ మీరా




ఖమ్మం అర్బన్ జూన్ 20 (విజన్ ఆంధ్ర): ఖమ్మం వన్ టౌన్ స్థానిక 37,45వ డివిజన్ సమస్యల పట్ల 37 వ డివిజన్ కార్యదర్శి, రావులపాటి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హాజరైన షేక్.నాగులమీరా మాట్లాడుతూ ఈ 37,45వ డివిజన్ లో డ్రైనేజ్ పనులు మొదలు పెట్టి నెల 20 రోజులు దాటిన కూడా ఇంకా పనులు పూర్తి కాకపోవడం చాలా దురదృష్టకరం ఎందుకంటే ఈ ప్రాంతం వ్యాపారాలకు ప్రసిద్ధి కంచింది ఇక్కడున్న వాళ్ళు వ్యాపారం చేసుకుంటే ఇళ్ళు కడిచే పరిస్థితి ఉండి ఇక్కడ సినిమా హాల్ కూడా ఉండడంతో ఈ థియేటర్ కూడా రావడం తగ్గింది. అదే ఏ ఎమ్మెల్యే ఎంపీ నో ప్రభుత్వ అధికారులు ఇంటి దగ్గర ప్రాంతంలో ఐతే ఒక్కరోజులోనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయ్. మరి సామాన్య ప్రజలు తిరిగే చోట చిన్నపాటి వ్యాపార రంగాల ఉన్న చోట ఎందుకు త్వరగా పనులు పూర్తి చేయట్లేదు రోజుకు రెండు షిఫ్ట్ లుగా పనులు చేసి ఈ పనులు త్వరగా పూర్తిచేయాలి ఆయన పేర్కొన్నారు. 37వ డివిజన్ అర్బన్ కమిటీ సభ్యులు షేక్.బేగం భాగం అజిత, 37 45వ డివిజన్ కమిటీ సభ్యులు వై.భాస్కర్ రాజు స్వాతి రామారావు షేక్.పాషా సభ్యులు తిరుపతి రావు వీరబాబు సాంబశివ రావు పాషా రాము మల్లేష్ తిలక్ గోపి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో పేదల ఇళ్ళు కూల్చివేత దుర్మార్గం

**- గుండ్ల సింగారం బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

**- ఇండ్ల పట్టాల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య పోరాటాలు**

**- నేడు హైదరాబాద్ లో ఇండ్ల స్థలాల సాధనకై అఖిలపక్ష సమావేశం**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

హనుమకొండ : హనుమకొండ గుండ్ల సింగారంలో శనివారం పేదల ఇళ్ళు కూల్చి వేయడం దుర్మార్గమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం గుండ్ల సింగారంలో పేదల ఇళ్ళు కూల్చివేత విషయం తెలుసుకున్న కూనంనేని సాంబశివరావు హుటా హుటిన హైదరాబాద్ నుండి విచ్చేసి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు,జిల్లా సిపిఐ నాయకులతో కలిసి గుండ్ల సింగారంలో సందర్శించారు. ఈ సందర్భంగా గుడిసె వాసులు సిపిఐ నాయకులకు తమ గోడు వెళ్లబోసుకుని, చిన్న పిల్లలు, మహిళలు అని చూడకుండా తమను తమ ఇండ్ల నుండి ఈడ్చి పడేశారని తెలిపారు. అలాగే బియ్యం, ఇతర నిత్యావసరాలను రోడ్డు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా విద్యార్థుల సర్టిఫికేట్ లను సైతం తీసుకోనివ్వకుండా పోలీసులు ఈడ్చుకొని వెళ్లారని విద్యార్థులు తెలిపారు. అనంతరం కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ హనుమకొండ గుండ్ల సింగారంలో ఇండ్లు కోల్పోయిన పేదలకు న్యాయం జరిగే వరకూ తాము అండగా ఉంటామని అన్నారు. భూకబ్జాదారులు ప్రభుత్వ



భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా స్పందించని అధికారిక యంత్రాంగం నిలువ నీడ లేని పేదలు 50 గజాల స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారిపై అర్ధరాత్రివేళ దొంగల మాదిరిగా దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాలలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న పేదల పై ప్రతాపం చూపుతున్నారని, దీనిపై ముఖ్యమంత్రి స్పందించి ఇలాంటి దుశ్చర్యలను నిలుపుదల చేయాలని, నిలుపుదల చేయని ఎడల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలను నిలుపుదల చేయకుంటే హనుమకొండ, వరంగల్ జిల్లాల నుండే రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఇళ్ళ స్థలాల పోరాటం ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.తాము ప్రభుత్వానికి మిత్ర పక్షంగా ఉన్నప్పటికీ పేదల కోసం ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగడుతామని హెచ్చరించారు.వామపక్షాల ఆధ్వర్యంలో పేదల ఇళ్ళు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దీనిపై ఆదివారం హైదరాబాద్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మక్దూం భవన్ లో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలపై ఒక భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుని ముందుకు సాగుతామని చెప్పారు. ఈ సందర్భంగా గుండ్ల సింగారంలో ఇండ్ల కూల్చివేతకు గురైన బాధితులతో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పేదలందరూ ఐక్యంగా నిలబడాలని, సిపిఐ పూర్తిగా అండగా ఉంటుందని చెప్పారు. ఇండ్ల పట్టాలు సాధించే వరకూ విశ్రమించేదిలేదని చెప్పారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జైలుకు అయినా వెళతాము కాని భూమిని వదిలేది లేదన్నారు.భూమి సాధించుకునే వరకు సిపిఐ మీ వెంటనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి, సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా, సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మేకల రవి, మండ సదాలక్ష్మి, వలీ ఉల్లాఖాద్రి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, సిపిఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, బొట్ల చక్రపాణి, సిపిఐ జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, ఏషబోయిన శ్రీనివాస్, కొట్టెపాక రవి, రాజు కుమార్, అలువాల రాజు, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పోసుగోటి రాము, గోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మాలోత్ మంగ, కొడెపాక బాబు, మామునూరి దామోదర్, గుడికందుల శివ, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, తాటికొండ ప్రశాంత్, బైసా మౌనిక, నలువాల సంధ్య, తాటికంటి మమత, గుంటి రజిత, గిన్నారపు రోహిత్, గుగులోత్ సురేష్, వందలాది గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భాహిర్భిమి కి వెళ్లిన మహిళ పై పంది దాడి



గట్టు జూన్ 20 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిదిలోని పెంచికలపాడు గ్రామములో శుక్రవారం బహిర్భుముకి వెళ్లిన మహిళ దళిత లక్ష్మమ్మ నుఉర్లో పంది విక్షణరహితంగా కోరికింది. గ్రామస్తులు చుసి పందిని తరుమగా వారిపై కూడ తిరగపడిందని, పందికి పిచ్చి లేసిందా అని గ్రామస్తులు బయందళనకు గురియైనారు. కుటుంబ సభ్యులు ఆమెను ప్రథమచికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం కర్నూలు హాస్పిటల్ తరలించారు. ఆమెకు ఆరచేయి వేళ్లు, చెతులు విరిగినట్టు తెలిపారు. గ్రామ పంచాయతి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ఉన్నత అదికారులు స్పందించి కుక్కల నుండి పందుల నుండి రక్షించాలని, అలాగే ప్రతి కుటుంబానికి మరుగుదొడ్లు కల్పించి గ్రామన్ని పరిశుభ్రంగా ఉండెటట్లు వర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## ప్రైవేట్ పాఠశాలల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

**- జిల్లా రవాణా అధికారికి వినతిపత్రం అందజేసిన**

**- విద్యార్థి సంఘాల నాయకులు**

గద్వాల జూన్ 20( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న స్కూల్ బస్సులు, వ్యాన్లు, ఇతర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారి (డిటిఓ)కి పిడిఎస్ యు,టిఎన్ ఎస్ ఎఫ్,యుఎస్ ఎఫ్ఐ. నాయకులు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
విద్యార్థుల భద్రత విషయంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ గడువు ముగిసిన వాహనాలు విద్యార్థులను తరలిస్తున్నాయి.
పర్మిట్, బీమా (ఇన్సూరెన్స్),పియుసి. సర్టిఫికెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారు.ప్రైవేట్ (వైట్ బోర్డ్) కాంట్రాక్ట్ క్యారేజ్ వాహనాలను అక్రమంగా స్కూల్ వాహనాలుగా వినియోగిస్తున్నారు.జిల్లా రవాణా



శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని అన్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతకు సంబంధించిన ఈ అంశాన్ని జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు. జిల్లా అధ్యక్షులు హాలింపాష, టిఎన్ ఎస్ ఎఫ్.నాయకులు సుభాన్, యుఎస్ ఎఫ్ ఐ. నాయకులు రంగస్వామి, ఆనంద్ పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై కందులు పంపిణీ

చారకొండ,జూన్ 20(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో రైతు వేదికలో సబ్సిడీలపై కందులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో తనుజరాజ్ అన్నారు.మండల కేంద్రంలో రైతు వేదికలో శనివారం రైతులకు కందుల మినికిట్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో చారకొండ, సిరుసనగండ్ల ఏఈవోలు సంతోషి, జ్యోతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి సంరక్షించాలి

**- మాజీ జెడ్పీటిసి వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్ రాం గౌడ్**

చారకొండ, జూన్20(విజన్ ఆంధ్ర):గ్రామాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటిసి గుండె వెంకట్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మికింది బాల్ రాం గౌడ్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో మొక్కలు నాటుట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలన్నారు.మొక్కలు నాటుడం వల్ల కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవచ్చు అన్నారు.కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జెసిబి చింతపల్లి వెంకటయ్య గౌడ్,వార్డు సభ్యులు వినిత గణేష్,పిల్లి లక్ష్మమ్మ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ ని అరికట్టాలి..

**-ఎంఈఓ రాములకు వినతి**

**- బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్, విద్యార్థి సంఘాల నాయకులు**

అయిజ జూన్ 20 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా పెంచుతున్న ఫీజులను వెంటనే నియంత్రించాలని కోరుతూ బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య,విద్యార్థి సంఘం నాయకులు ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య, విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అన్యాయం చేస్తుందని విద్యాశాఖ మంత్రి మన ముఖ్యమంత్రి అయినప్పటికీ విద్యా విధానంలో చాలా లోపాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. అంతేకాకుండా ఫీజుల నియంత్రణ చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఎంఈఓ రాములకు వినతి పత్రం సమర్పించారు. ఫీజుల పేరుతో యాజమాన్యాలు చేస్తున్న దోపిడీని అరికట్టి, పేద విద్యార్థులకు భారం లేకుండా చూడాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# రౌడీ డాక్టర్



**- చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్రిక్తత**

**- పంటి నొప్పితో వచ్చిన గిరిజన ఆదివాసీ ఉపాధ్యాయునిపై వైద్యుడు దాడి**

**- బైకు అడ్డంగా పెట్టావు అంటూ వాచ్మెన్ అతి ఉత్సాహం తొ ఘర్షణ**

**- వైద్యుడు చేయి చేసుకోవడం పట్ల ఆదివాసి సంఘాలు ఘురం ఘురం**

**- ఉపాధ్యాయ సంఘాల నిరసన**

చర్ల , జూన్ 20 (విజన్ ఆంధ్ర): చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ వైద్యుడు గుండాయిజం చలాయించాడు , ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో ప్రవర్తించాల్సిన తీరు పక్కకు పెట్టి ఆవేశంతో వైద్యుడిని అని మరిచి ఓ రౌడీ లా సహనం కోల్పోయి దుర్భాషలాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయున్ని రెండు చెంప చెల్లుమనిపించాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది, పంటి నొప్పితో చికిత్స కోసం వచ్చిన ఒక ఆదివాసి ఉపాధ్యాయుడిపై ఆసుపత్రి వైద్యుడు చేయి చేసుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది

**అసలేం జరిగింది**

పలక నాగేశ్వరరావు అనే ఉపాధ్యాయుడు తీవ్రమైన పంటి నొప్పితో చికిత్స నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు, ఆసుపత్రి ఆవరణలో వాచ్మెన్ వాహనాన్ని పక్కకు పెట్టాలని అతి ఉత్సాహం చూపించడంతో ఘర్షణ మొదలైంది, ఉపాధ్యాయుడు ఆసుపత్రి లోనికి వెళ్లి తిరిగి వాహనాన్ని తీసుకొని వెళ్తున్న క్రమంలో వాచ్ వన్ గట్టిగా పట్టుకున్నాడని ఇంతలో అక్కడికి వచ్చిన సదరు ప్రభుత్వ వైద్యుడు ఒక్కసారిగా ఆగ్రహానికి లోనై వాహనం ఎక్కడ పెట్టాలనే విషయంపై వాగ్వివాదం జరుగుతున్న క్రమంలో కారు లోనుండి దిగి వస్తూనే టీచర్‌ను వైద్యుడు దుర్భాషలాడుతూ చెంపదెబ్బలు కొట్టారని బాధిత ఉపాధ్యాయుడు ఆరోపిస్తున్నారు

**నిరసనల వెల్లువ**

టీచర్ పట్ల వైద్యుడు ప్రవర్తించిన తీరుపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి, ప్రాణం కాపాడాల్సిన వైద్యుడే 'రౌడీ'లా ప్రవర్తించడం పట్ల గిరిజన, ఆదివాసి సంఘాలు



మండిపడుతున్నాయి, కనీస విజ్ఞత లేకుండా ఉపాధ్యాయునిపై చేయి చేసుకున్న సదరు వైద్యుడిపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు,

**దీనిపై డి సి హెచ్ ఓ డాక్టర్ రవి బాబు వివరణ**

డిసిహెచ్ఓ , డాక్టర్.రవిబాబు ను విజన్ ఆంధ్ర ప్రతినిధి వివరణ కోరగా, ఆసుపత్రి సిబ్బంది ఎవరైనా ఆసుపత్రికి వచ్చిన రోగులపై చెయ్యి ఎత్తడం కానీ, దురుసుగా ప్రవర్తించిన కానీ దుర్భాషలాడిన గాని చర్యలు తీసుకుంటామని , ఆరోపణ నిజ నిర్ధారణ జరిగితే సదరు వైద్యునిపై వాచ్మెన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు,

బాధితుడికి జరిగిన అవమానంపై స్థానిక ప్రజలు సైతం ఆందోళన చెందుతున్నారు, బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి, రోగిని గౌరవించాల్సింది పోయి, దాడికి దిగడం ఆసుపత్రి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది, ఓ ప్రభుత్వ ఉద్యోగి మరో ప్రభుత్వ ఉద్యోగిపై దురుసుగా ప్రవర్తించడం పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సదరూ వైద్యున్ని సస్పెండ్ చేయాలని ఆదివాసీ సంఘాలు ,మండల ప్రజలు కొరుతున్నారు

# ఎంపీపీ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం



మందమర్రి, జూన్ 20 (విజన్ ఆంధ్ర ): క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 13 వ వార్డు పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ గోడిసెల సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత,వార్డు కౌన్సిలర్ జక్కుబోయిన మంజుల,కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కమిషనర్ మారుతి ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్నె సంధ్యారాణి,పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

## - అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)భీమ్యా నాయక్



కొత్తకోట జూన్ 20 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ప్రారంభించిన "వన మహోత్సవం" కార్యక్రమ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భీమ్యా నాయక్ సూచించారు. శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి, అమడబాకుల గ్రామపంచాయతీలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భీమ్యా నాయక్ పాల్గొని మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలలు మరియు నర్సరీలను సందర్శించిన అదనపు కలెక్టర్, పాఠశాలల్లో రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. పాఠశాలల నిర్వహణ తీరును సమీక్షించి విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదనంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నిర్వహణపై వివరాలు తెలుసుకుని, మొక్కలను నాణ్యతతో పెంచాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ ఉమాదేవి, ఎంపీడీఓ వినీత్,పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు శిరీష, గాయత్రి, యాదవ్ ఉపసర్పంచ్ అంజినాయక్, నాయకులు గోకరయ్య, డి బాలరాజు, రంగారెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలను ప్రైవేట్ బడికి పంపం

## – బోరిగాం తాండలో తీర్మానం

నిర్మల్. జూన్ 29 ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలంలోని బోరిగాం తండా గ్రామస్తులు ప్రైవేటు బడికి పిల్లల్ని పంపవద్దని శనివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ప్రైవేట్ బడి బస్సును ఊరిలోకి రానీయవద్దని, బోరిగాం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకే పిల్లలందరినీ పంపించాలని సమస్త గ్రామ ప్రజలు ముక్తకంఠంతో నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్ వర్మ, గ్రామ ఉపసర్పంచ్ వసంతరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్,ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ రజిత,తాండ నాయకులు రాథోడ్ సంతోష్, ప్రేమ్ దాస్, భానుచందర్, భాస్కర్ నాయక్, నరేందర్,రామ్, రామచంద్ర, పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు, యువకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఉద్యమమే శరణ్యం

## తపస్ సభ్యత్వ అభియాన్ ప్రారంభంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్

మక్తల్, జూన్ 20 విజన్ ఆంధ్ర : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని మక్తల్ మండలం లోని ఉప్పర్ పల్లి, లింగంపల్లి, మాద్వార్, సంగంబండ, చందాపూర్, కాట్రేవ్ పల్లి, కర్ని, చిట్యాల, ముస్లాయిపల్లి, దాదాన్ పల్లి పాఠశాలల్లో ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ

గత అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని అన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసిందని తెలిపారు. అందుకు ఉపాధ్యాయులంతా ఉద్యమానికి తోడుగా నిలవాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ బడుల పటిష్టత కోసం కృషి చేస్తూ బాధ్యతగల జాతీయ భావాలు గల యువతను సిద్ధం చేయడమే తపస్ లక్ష్యమని తెలిపారు.



ఈ కార్యక్రమంలో

ప్రధానోపాధ్యాయులు నాగార్జున, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి,జిల్లా కార్యదర్శి వెంకట్ రాములు, మండల అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి రాకేష్, సహా కార్యదర్శి రాజాంజనేయులు కోశాధికారి అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రామంజ నేయులు,కాంప్లెక్స్ కన్వీనర్ లు ప్రవర్ధన్ రెడ్డి,రవీందర్ రెడ్డి, జగదీశ్,శివరాజ్,వెంకటేష్ కనకాద్రి, రాములు,కమలాకర్,మాధవి, పావని, నీలిమ,అనురాధ,అనిత, జ్యోతి,మౌనిక, షహీన్ ఫాతిమా, వరలక్ష్మి,కల్పన,రమ్య, ప్రతిభ, రమేష్, శివకుమార్,పూజిత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు వాసవి క్లబ్ సేవ కార్యక్రమాలు

మక్తల్, జూన్ 20 ( విజన్ ఆంధ్ర ): మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో (డాన్ టూ డస్క్ ) సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుండి విచ్చేసిన ముఖ్య అతిథి, విశిష్టఅతిథి, రీజియన్ చైర్మన్ లను స్వాగతించడం జరిగింది. అనంతరం ఉదయం 9-45 నేరెడగం గ్రామంలో ఉన్న గోకులంలో గోవులకు దాన అందించడం,

ఉదయము 11-45 మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి లో బ్లడ్ డోనర్ల పేర్లు మరియు ఫోన్ నెంబర్ల పట్టిక ప్రదర్శించడం,

మధ్యాహ్నము 1-00 ఇట్టి కార్యక్రమం కు విచ్చేసిన ముఖ్య అతిథులకు వాసవి విశిష్ట సేవకు వాసవి క్లబ్ వాలింటియర్ యొక్క వివరముల పట్టికను అందజేయుట,మధ్యాహ్నం 1-30 కు స్థానిక మక్తల్ బస్టాండ్ దగ్గరలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు విడుదల చేసిన ఎమర్జెన్సీ నెంబర్ల పట్టిక ప్రదర్శన,మధ్యాహ్నము 2-00 గంటలకు పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో పదవ తరగతి టాపర్లకు సన్మానం, గోల్డ్, సిల్వర్ మెడల్స్, మెరిట్ కార్డు అందజేత, స్టేజ్ ప్రోగ్రాంలో పదవ తరగతి టాపర్స్ కు ముఖ్యఅతిథి భానూరి



నర్సింలు ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ మరియు గెస్ట్ ఆఫ్ ఆనర్ స్వాతి కొంపల్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మేడం చే సిల్వర్ మెడల్, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రము, శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిథి మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు ప్రతి సంవత్సరం జూన్ మాసంలో కొన్ని కోట్ల రూపాయలతో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కార్యక్రమాలు చేస్తున్నారని తెలపడం జరిగింది. గెస్ట్ ఆఫ్ హనర్ మాట్లాడుతూ.. వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు వైశ్యులకే కాకుండా అన్ని కులాల వారికి కూడా చేస్తున్నామని, అందులో భాగంగా మక్తల్ ప్రాంతానికి వచ్చామని ఈ సందర్భంగా తెలిపారు. రీజియన్ చైర్మన్ మాట్లాడుతూ.. వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు బీద వారు వినియోగించుకోవాలని, బీద విద్యార్థులకు నోట్ బుక్స్,బీద మహిళలకు చీరలు మొదలగు కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. మధ్యాహ్నము 3-00 ఎమ్మార్వో ఆఫీస్ నందు మొక్కలు నాటడం మరియు మొక్కల రక్షణకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేయడం,సాయంత్రం 5.00ఆనంద నిలయం విద్యార్థులకు ఫస్ట్ ఎయిడ్ కిట్ అందజేశారు. వచ్చిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్లు డాన్ టు డస్క్ ప్రోగ్రాం మంచిగా నిర్వహించారని వాసవి క్లబ్ సభ్యులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల తహసీల్దార్ ఇల్లూరి సతీష్ కుమార్,వాసవి క్లబ్ మాజీ గవర్నర్ కల్వ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బిలకంటి నరసయ్య,మక్తల్ వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి కొత్త ఆంజనేయులు, వాసవి క్లబ్ కోశాధికారి తాళంపల్లి పవన్ కుమార్, మాజీ కార్యదర్శి దొంత లక్ష్మణ్, సంజీవ్ కుమార్, మాదవి,మక్తల్ మండల గిరిదావర్ బాలరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్,స్కూలు యాజమాన్యం, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి జూన్ 23న 'ఛలో సచివాలయం'

**అక్రమ ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి**

**కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపార ధోరణికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్**

**తెలంగాణ విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలని యూఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి**

**విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొనాలి : చంద్రకాంత్**




కుత్బుల్లాపూర్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న నిర్వహించనున్న 'ఛలో సచివాలయం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం షాపూర్‌నగర్‌లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల వసూళ్లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల బలవంతపు విక్రయాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా, అవసరమైన విద్యా సామగ్రిని తమ వద్ద నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అక్రమాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని వెంటనే నియమించాలని ఆయన కోరారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యూఎస్ఎఫ్ఐ ప్రధాన డిమాండ్లలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల వసూళ్లను నిలిపివేయడం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల బలవంతపు విక్రయాలపై చర్యలు తీసుకోవడం, విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ)ను సమర్థంగా అమలు చేయడం, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 23న నిర్వహించనున్న 'ఛలో సచివాలయం' కార్యక్రమంలో విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చంద్రకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు రవి, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లారీల బ్యాటరీ దొంగతనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కేసులు శిక్షించాలి



భూపాలపల్లి జిల్లా జూన్ 20 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో జాతీయ రహదారికి ఇరువైపులా సిఆర్ నగర్ నుండి మంజునగర్ వరకు నిలిచి ఉన్న భారీవానాల నుండి తరచు లారీల బ్యాటరీలు దొంగలచే దొంగలించబడుతున్నాయి. దొంగలించిన వాహన యజమానులు బ్యాటరీల ధర12000/- నుంచి18 వేల వరకు నష్టపోతున్నారు. గతంలో ఇదేవిధంగా రోజు బ్యాటరీ దొంగతనాలు జరిగేవి. పోలీస్ వారు నైట్ పెట్రోలియం నిర్వహించి దొంగలను పట్టుకొని వారిపై చట్టపరమైన కేసులు పెట్టిన తర్వాత చాలా రోజుల వరకు బ్యాటరీల దొంగతనాలు జరగలేదు. ఈ మధ్య కాలంలో లారీ ల బ్యాటరీలు తరుచు దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పోలీస్ వారు నైట్ పెట్రోలింగ్ చేసి ఈ దొంగతనాలకు పాల్పడుతున్నవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు కోరుతున్నారు.

## దైనందిన జీవితంలో యోగా చేయాలి



మందమర్రి, జూన్ 20 (విజన్ ఆంధ్ర) : అధికారులు,కార్మికులు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకొని, నిత్యం సాధన చేయాలని మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాధాకృష్ణ సూచించారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జీయం కార్యాలయంలో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం ప్రతి ఒక్కరు యోగ తప్పనిసరిగా చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ మరింత ప్రగతి సాధిస్తుందని జీఎం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీయం లలిత్ ప్రసాద్,ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ,సీఎంఓఏఐ జాయింట్ సెక్రెటరీ రవి,డీజీఎం పర్సనల్ అశోక్,సీనియర్ పిఓ సత్యనారాయణ,ఫిట్ సెక్రెటరీ గీతిక పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం కొరకు కొత్త బోర్ వేయించిన సర్పంచ్

లింగాల గణపురం జూన్ 20(విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్లలో గణేష్ టౌన్ షిప్ లో ప్రజల మంచినీటి కొరత గుర్తించి బోరు వేయించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఈ కార్యక్రమంలో టౌన్ షిప్ అధ్యక్షులు గుర్రం బాలరాజు గౌడ్, వార్డ్ మెంబర్ గొరిగే సాయిలు,ఉపఅధ్యక్షులు చిట్ల తిరుమల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోర్నాల రమేష్, రిటైర్డ్ అప్కార్ SI కొయ్యడ రామచంద్రం, అమృత రెడ్డి, ధనజయ్, అశోక్, నరేష్ రెడ్డి, కోతి రాజు, తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో అపరిశుభ్ర శౌచాలయాలు

**- విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమా?**

**- నిర్లక్ష్య తీరుపై ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ ఆగ్రహం**

**- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో అధికారుల వైఫల్యమని విమర్శ**



షాద్‌నగర్, విజన్ ఆంధ్రా జూన్ 20 : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన ప్రభుత్వ పాఠశాలల్లోనే అపరిశుభ్రత రాజ్యమేలుతుండటం ఆందోళన కలిగించే అంశమని ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ సెక్రటరీ శ్రీకాంత్ నాయక్ మండిపడ్డారు. ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పాఠశాలలో శౌచాలయాలు అపరిశుభ్రంగా ఉండడం, తాగునీటి సౌకర్యాలు తగిన స్థాయిలో లేకపోవడం,విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను పరిశీలించిన శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు సంబంధించిన అంశాలను నిర్లక్ష్యం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు పెరిగాయని వాటిని తొలగించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల అడుగడుగునా నిర్లక్ష్యం వెంటాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో నీటి సమస్య అధికంగా ఉందని విద్యార్థులు తమతో చెప్పారని , ఆ సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వాలు విద్యా రంగ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కూడా అందించలేకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా బాలికల కోసం పరిశుభ్రమైన శౌచాలయాలు లేకపోవడం వారి విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు కేవలం విద్య బోధించే కేంద్రాలు మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే ఆలయాలని పేర్కొన్న ఆయన, అలాంటి చోట్ల అపరిశుభ్రత నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు అనారోగ్య సమస్యలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడితే అందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, శౌచాలయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన మరియు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల్లోనే అపరిశుభ్రత ఉంటే అది కేవలం నిర్లక్ష్యం కాదు. భావితరాల ఆరోగ్యంతో చెలగాటమే అని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం, అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ అదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ రామ్ చరణ్, సోహెల్,సన్నీ, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ. ఎమ్మెల్యే సహకారంతోనే

# రిటైర్డ్ సంఘ భవనం కు స్థలం కేటాయించిండ్రు...

**- గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేసేందుకు చూస్తున్నారు వారి నుండి స్థలాన్ని కాపాడండి...**

**- విలేకరుల సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నిమ్మాయిల మల్లేశం....**

సదాశివపేట :విజన్ఆంధ్ర: పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంగం భవన నిర్మాణం కోసం సర్వేనెంబర్ 108 కందకం గల 250 గజాలు స్థలము వాటర్ ట్యాంక్ దుర్గమ్మ మందిర్ దగ్గర గల స్థలాన్ని 2005 సంవత్సరంలో అప్పటి ఎంపీ ఆలే నరేంద్ర .ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి లా ఆధ్వర్యంలో స్థలము కేటాయించి భూమి పూజ చేయడం జరిగిందని. సదాశివపేట రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మల్లేశం తెలిపారు .శనివారం సంఘ భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుండి అట్టి స్థలంలో పంద్రాగస్టు. 26 జనవరి సందర్భంగా జెండాలు ఎగరవేయడం జరిగిందని అనివార కారణాలవల్ల భవన నిర్మాణం చేయలేక పోయామని. ప్రస్తుతం అట్టిస్థలాన్ని గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మాకు కేటాయించిన స్థలానికి రక్షణ కల్పించాలని పత్రిక విలేకరుల సమావేశం ద్వారా తెలపడం జరుగుతుంది. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్కు మరియు మున్సిపల్ కమిషనర్ కు. స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకుపోయి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఇట్టి స్థలం లో భవనం నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ విలేకరులతో సమావేశంలో రిటైర్డ్ సంఘం పూర్వ అధ్యక్షులు బోడపల్లి శంకరప్ప. జిల్లా కౌన్సిల్ సభ్యులు అంబటి విశ్వనాథం. కార్యదర్శి తుక్కుదేదాస్. పట్లూరి వీరప్ప. కనక బుచ్చప్ప. సిహెచ్ మల్లేశం. షీలా విశ్వనాథం. నాగారం పెంటయ్య, వైద్యం శ్రీశైలం, సంగం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారత్ అందించిన యోగా మహోపహారం

**- ప్రశాంత మనసుకు.. ఆరోగ్య జీవితానికి యోగానే మార్గం**

**- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ యోగా కార్యక్రమం**

**- పాల్గొన్న బిజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

షాద్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 20 : భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం యోగా అని, ప్రశాంతమైన మనసుకు, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగానే పునాది అని బిజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ ప్రతాప్ సింగ్ శుక్లా, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, ఆర్. కృష్ణయ్య, ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, సినీ నటుడు నవీన్ పొలిశెట్టి తదితరులు హాజరయ్యారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యోగా శిక్షకులు, యోగా సాధకులు, విద్యార్థులు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ విధానాలను ప్రదర్శిస్తూ వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. పాల్గొన్న ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో జూన్ 21ను ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రపంచంలోని 200కు పైగా దేశాల్లో యోగా దినోత్సవం నిర్వహించడం ద్వారా భారతీయ సంస్కృతి, జీవన విధానం విశ్వవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా కీలకమని పేర్కొన్నారు.గత ఏడేళ్లుగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంత భారీ స్థాయిలో యోగా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. దేశంలోనే అతిపెద్ద యోగా కార్యక్రమాల్లో హైదరాబాద్ జంట నగరాల కార్యక్రమం ఒకటిగా నిలవడం గర్వకారణమని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.యోగాను అలవాటు చేసుకుందాం.. ఆరోగ్య భారత్ వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు.

# బిజిఆర్.హై స్కూల్ లో ముందుగా ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

అయిజ జూన్ 20 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని బిజిఆర్.(సిబిఎస్ఈ )హై స్కూల్ నందు జూన్ 21 ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఆదివారం సెలవు దినం కావడంతో ముందస్తుగా యోగ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల యొక్క పిఈటి.సూర్యచంద్ర ఆధ్వర్యంలో యోగ ఆసనాలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాల యొక్క కరస్పాండెంట్ బాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు




యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుపుకుంటారు.యోగ ఆసనాలు చేయటం వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం , శారీరకంగా ,మానసికంగా ఎంతో మెరుగుపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కాదు... రైతు వంచన

**కాంగ్రెస్ హామీలన్నీ బూటకమేనన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**పేరు మార్పులతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం**

**రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలులో కాంగ్రెస్ విఫలం**

**యూరియా, ధాన్యం కొనుగోళ్లలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు**

**రైతు బీమా అందరికీ అమలు చేయకపోతే పోరాటం తప్పదు: బీఆర్ఎస్**

కుత్బుల్లాపూర్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో రైతులకు భరోసా కల్పిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతాంగాన్ని వంచించడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శించారు. చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పథకాల పేర్లు మార్చి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందడం లేదని, ధాన్యం కొనుగోళ్లలో కూడా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వెనుకబడిందన్నారు. రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా పేరు మార్చడం తప్ప రైతులకు కొత్తగా ఎలాంటి ప్రయోజనం కల్పించలేదని ఆరోపించారు. రెండు లక్షల రూపాయల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి, తూతూమంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు 600 మంది రైతులు ఉండగా కేవలం 13 మందికే రుణమాఫీ వర్తించిందని తెలిపారు. రైతు రుణమాఫీ అమలుపై అసెంబ్లీలో ప్రశ్నించినప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత గ్రామంలోనే పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు కాలేదని ఆరోపించారు. రైతు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేసీఆర్



ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బీమా అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించిందని, అర్హులైన అనేక మంది రైతు కుటుంబాలు ప్రయోజనాలకు దూరమయ్యాయని ఆరోపించారు. తెలంగాణను దేశంలోనే అధిక ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో కూడా ప్రభుత్వం వైఫల్యం చెందుతోందన్నారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చిన పాలనకు భిన్నంగా, నేడు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమా పథకాన్ని ప్రతి అర్హ రైతు కుటుంబానికి అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కేపీ వివేకానంద్, లేనిపక్షంలో రైతుల తరపున బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

# రీ సర్వే తో భూవివాదాలు లేని వాతావరణం




**- మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామంలో గ్రామ సభ**

**- అవగాహన సదస్సులు తహసిల్దార్ నాగరాజు వెల్లడి**

కాటారం డివిజన్ ప్రతినిధి, జూన్ 20 (విజన్ ఆంధ్ర) : భూముల సమస్యలు, వివాదాలు లేని వాతావరణాన్ని నెలకొల్పడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని కాటారం తహసిల్దార్ నాగరాజు పేర్కొన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వగ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో పాతకాలం నాటి నక్శాలు లేని, సరిహద్దులు లేని భూములు, వివాదాలతో కూడిన వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అత్యంత అధునాతన పరికరాలతో జీపీఎస్ విధానంలో భూముల సర్వే కార్యక్రమం చేపట్టేందుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ధన్వాడ లో జరిగిన గ్రామసభకు సర్పంచ్ చిటూరి మహేష్ గౌడ్ అధ్యక్షత వహించగా శంకరపల్లి సర్పంచ్ అజ్మీరా కిషన్ నాయక్, రెవెన్యూ , సర్వే అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఒకే వసతి గృహం నుంచి ఆరుగురు భారత సైన్యానికి ఎంపిక



మహబూబ్‌నగర్, అర్బన్ జూన్ 20 (విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహం--బి విద్యార్థులు సాధించిన విజయంపై జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రశంసలు కురిపించారు. వసతి గృహంలో చదువుతూ భారత సైన్యంలో ఉద్యోగాలకు ఎంపికైన ఆరుగురు విద్యార్థులను కలెక్టర్ ఖుష్బూ గుప్తా అభినందించారు. ఒకే వసతి గృహం నుంచి ఒకే నియామక ప్రకటన ద్వారా ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం విశేషమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉప సంచాలకురాలు సునీత, సహాయ సంక్షేమ అధికారి సుదర్శన్, వసతి గృహ సంక్షేమ అధికారి డాక్టర్ కృష్ణమోహన్‌లను ప్రత్యేకంగా అభినందించారు.
గత మూడు సంవత్సరాల్లో ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహం--బి నుంచి 37 మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం గర్వకారణమని కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి, అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# వానకాలం వచ్చింది సారూ

**- డ్రైనేజీ కాలువలు ఎప్పుడు పూర్తి చేస్తారు ?**

**- వర్షపు నీరు రోడ్డుమీదనే ప్రవహించాలా?**

**- మురికి నీటితో సహవాసం చేయాల్సిందేనా?**

**- కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన డ్రైనేజీ సిస్టం గంగ పాలేనా ?**

**- వరంగల్ ఖమ్మం హైవేలో కోట్లు ఖర్చుపెట్టిన డ్రైనేజీ కాలువలు మాయమేనా?**

తొర్రూర్ జూన్ 20 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మున్సిపల్ పరిధిలో వరంగల్ ఖమ్మం హైవేకు ఇరువైపులా డ్రైనేజీ పనులను మొదలుపెట్టి అసంపూర్తిగా పూర్తి చేసిన పట్టించుకోని అధికారులు. వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో డ్రైనేజీ సిస్టం సరిగా లేక తొర్రూర్ ప్రజలు మురికినీటితో సహవాసం చేయవలసిందేనా అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. సుమారు 10 కోట్ల రూపాయలతో డ్రైనేజ్ పనులను అట్టహాసంగా ప్రారంభించి ఇరువైపులా నిర్మించి బాటలకు అడ్డంగా ఉన్న కాలువలను జాయింట్ చేయక అట్లే వదిలేసిన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు మున్సిపల్ అధికారులు. ఇప్పటికైనా ఆ డ్రైనేజ్ ఇష్యూన్ని పూర్తి చేయించి డ్రైనేజ్ దుర్గంధపు వాన నుంచి ప్రజలను కాపాడాలని కోరుచున్నారు. వర్షాకాలం ప్రారంభమైనా కూడా అటువైపు ఆలోచించే అధికారులు ప్రజాపాలకులు లేరు. ఇప్పటికీ డ్రైనేజ్ కాలువల మధ్యలో కరెంటు స్తంభాలు అట్లనే ఉన్న విద్యుత్ శాఖ వారు కూడా వాటిని,తీసి,పునరుద్ధరిస్తామని ఆలోచనలో విద్యుత్ శాఖ కూడా లేకపోవడంతో పట్టణ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ కాలువలలో ఇప్పటికీ చెత్తాచెదారం మురికినీరు ఉండడంతో ఈగలు దోమలు ఈ వర్షాకాలంలో రుజువు నుంచి ప్రజలకు అనారోగ్యం పాలు కాకుండా వాటిని జాయింట్ చేసి చెరువులలోకి వెళ్లే విధంగా పనులను అధికారులు డ్రైనేజీ పనులపై శ్రద్ధ పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారూ. ముందుచూపు చర్యతో పట్టణ ప్రజలను డ్రైనేజీ సిస్టం నుండి కాపాడాలని కోరుచున్నారు. డ్రైనేజ్ కాలువలు తీసి పూర్తి చేసినప్పుడు వ్యాపారస్తులు ఇంటి యజమానులు చాలా ఇబ్బందుల పాలు పడ్డారు. మళ్లీ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఒకవేళ విస్తరించి నట్లయితే పది కోట్ల రూపాయలతో కట్టిన డ్రైనేజ్ ఎందుకో పనికిరాకుండా రోడ్డు వెడల్పు లోనే పోతుంది ముందు సేపు లేని అనవసరపు ఖర్చులను తగ్గించి ప్రజా ధనాన్ని కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు మునుముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా తొర్రూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో పాలకులు అధికారులు ముందంజలో ఉంచాలని తోరూర్ ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా ఆవిష్కరించే దిశగా పాలకులు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు.

# ఒక క్లిక్‌తో యూరియా బుకింగ్ !!

**- క్యూలకు చెక్... యాప్‌కు గ్రీన్ సిగ్నల్**

**- యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, కలెక్టర్**

**- రైతులకు పారదర్శక సేవలందించడమే లక్ష్యం అని ప్రకటన**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 20 (విజన్ ఆంధ్ర): పెద్దపల్లి జిల్లా రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన మొబైల్ ఫెర్టిలైజర్ (యూరియా) బుకింగ్ యాప్‌ను శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని యాప్‌ను అధికారికంగా ప్రారంభించారు. రైతులు ఇకపై యూరియా కోసం ఇబ్బందులు పడకుండా తమ మొబైల్ ఫోన్ల ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభించనుంది. వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో ఇది కీలక ముందడుగుగా అధికారులు పేర్కొన్నారు. యాప్ ద్వారా ఎరువుల లభ్యత, బుకింగ్ వివరాలు, పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉ ఉడటంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయానికి అవసరమైన ప్రతి సేవను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకొని ఎరువుల కోసం పడే ఇబ్బందులను తగ్గించుకోవాలని సూచించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉ ఐదని ఈ సందర్భంగా వెల్లడించారు.

# సర్పంచుల గౌరవ వేతనాల విడుదలపై సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

దౌల్తాబాద్,జూన్ 20(విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి,దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు శనివారం మండల కేంద్రంలో సర్పంచులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సర్పంచుల సమస్యలను గుర్తించి గౌరవ వేతనాలను విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు, సర్పంచులు బందారు లాలూ, ముచ్చమర్రి అనురాధ-రమేష్, బొక్కల నాగరాజు, పెరుమాండ్ల నర్సింలు, గజ్వేల్ దుర్గేశ్, దుభాషి లక్ష్మి, అలీ, జాంగీరవ్వ, నాయకులు రైతన్న, కుమ్మరి స్వామి, పిట్ల కనకరాజు, బోర్రోల్ల స్వామి, పంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది: నాగేందర్ గౌడ్



చేవెళ్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ విమర్శించారు. శనివారం చేవెళ్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ ఇన్‌చార్జి దేశమల్ల ఆంజనేయులుతో కలిసి ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ రైతులకు అవసరమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమన్నారు. యూరియా బుకింగ్ యాప్ పేరుతో రైతులపై అదనపు భారం మోపకుండా సేవా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా నేరుగా సరఫరా చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన రైతు భరోసా, కౌలు రైతుల ఆర్థిక సహాయం, వరి బోనస్ వంటి హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు సకాలంలో అందేదని, ప్రస్తుతం పెట్టుబడి కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో విత్తనాల కొరత తీవ్రంగా ఉందని, కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకొని సబ్సిడీ విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్, నవాబ్ పేట్ మండలాల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణచందు, నాయకులు అనంత్ రెడ్డి, తలారి యాదయ్య, బ్యాగరి సుదర్శన్, గోపాల్, కృష్ణ, బేగరి నర్సింలు, కరుణాకర్ రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, మిట్ట వెంకట్ రంగారెడ్డి, ఊరడి రాంప్రసాద్, వెంకటేష్, మాధవ్ రెడ్డి, ఉపేందర్ పృథ్వి, మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామ సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్ తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని మరియు కర్ర రవీందర్ రెడ్డి,జాగిరి చిలకమ్మ,పందిల్ల గ్రామంలో బోడిగె రాజయ్య హుస్నాబాద్ పట్టణంలో మిల్కూరి రాజయ్య బెజగం జయమ్మ, గడిపే రాములు వారి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. అనంతరం మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకొని మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారివెంట స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# షెర్లింగంపల్లి నియోజకవర్గ నాయకుల చేతుల మీదుగా నిజామాబాద్ తొలి మేయర్ ధర్మపురి సంజయ్‌కు ఘన సన్మానం



నిజామాబాద్ జూన్ 20:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, నిజామాబాద్ తొలి మేయర్ ధర్మపురి సంజయ్‌ను షెర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సోహైల్ ఖురేషి, అశ్రఫ్, అబ్దుల్ సత్తార్, శ్రీరాములు, నర్సింహా రెడ్డి, అశోక్, మునీర్, ఖాలేద్ ఖురేషి, అబ్దుల్ సలీమ్, మహ్మద్ రియాజ్ తదితరులు పాల్గొని ధర్మపురి సంజయ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సామాజిక సేవలో ధర్మపురి సంజయ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజల సంక్షేమం, సామాజిక ఐక్యత కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ, తనపై చూపిన అభిమానానికి, గౌరవానికి షెర్లింగంపల్లి నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడగా, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ది తుగ్లక్ పాలన

## రైతులను రోడ్లపైకి లాగిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే

**- రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదు**

**-కేసీఆర్ పాలనలో రారాజుగా ఉన్న రైతు.. నేడు రేవంత్ రాజ్యంలో రోడ్డున పడ్డాడు**



నిజామాబాద్ జూన్18:( విజన్ ఆంధ్ర) రైతులను ఇబ్బంది పెడుతున్న యూరియా యాప్ ను పూర్తిగా రద్దు చేయాలనీ, రైతులకు ఎకరానికి నాలుగు సంచుల యూరియాను ఎలాంటి ఆంక్షలు లేకుండా ఒకేసారి పంపిణీ చేయాలని మరియు సొసైటీలో షాపుల్లో సరిపడా యూరియా విరివిగా ఉంచాలని పలు డిమాండ్‌తో బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చీం 63 వేల్పూర్ x రోడ్ భారీ ధర్నా, రస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బాల్కొండ శాసనసభ్యులు, మాజీ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు కడుపు మంటతో, ఆవేదనతో రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన దుస్థితిని ఈ రాక్షస ప్రభుత్వం, దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని ధ్వజమెత్తారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం" ఎన్నటికీ ముందడుగు వేయలేదని, రైతులు లేకపోతే రాజ్యమే లేదని మన పెద్దలు చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు ప్రతి చిన్న అవసరానికి, హక్కుల కోసం రోడ్డెక్కి కొట్లాడాల్సి వస్తోందని, అలాంటి దారుణమైన పరిస్థితి నేడు రాష్ట్రంలో దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) రైతులను కంటికి రెప్పలా, గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు.. దశాబ్దాలుగా తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న కరెంట్ కష్టాలను దూరం చేస్తూ 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, వరద కాల్వల ద్వారా గోదావరి జలాలను పోచంపాడుకు తరలించి, అక్కడి నుండి కప్పలవాగు, పెద్దవాగులను నింపిన విధానాన్ని గుర్తుచేశారు.

జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖాధికారులు ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చేస్తున్న ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు చెప్తున్న లెక్కల ప్రకారమే జిల్లాలో మొత్తం 3 లక్షల మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 1.5 లక్షల మందికి మాత్రమే 4 లక్షల యూరియా సంచులను పంపిణీ చేశారని, అంటే ఒక్కో రైతుకు రెండు సంచులు కూడా సరిగా అందలేదని ఎద్దేవా చేశారు. మిగిలిన 1.5 లక్షల మంది రైతులకు ఇప్పటివరకు ఒక్క సంచి కూడా అందలేదని ఆరోపించారు.

జిల్లాలో దాదాపు 6 లక్షల ఎకరాల సాగు భూమి ఉందని, ఎకరానికి కనీసం 4 సంచుల చొప్పున లెక్కించినా ఒకే పంట కాలానికి 24 లక్షల సంచుల యూరియా అవసరమవుతుందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 4 లక్షల సంచులు మాత్రమే ఇచ్చి, ఇంకా 20 లక్షల సంచుల కొరత ఉండగా స్టాక్ ఫుల్ ఉందని ప్రకటించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సొసైటీలు డిఫాల్ట్ అయ్యాయంటూ కాంగ్రెస్ నేతలు సాకులు వెతుకుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ వేధింపుల చర్యల్లో భాగంగా ఇప్పటికే సొసైటీ చైర్మన్లపై మూడు సార్లు ప్రత్యేక ఆడిట్ నిర్వహించినప్పటికీ ఎలాంటి అవకతవకలు తేలలేదని, 2014కు పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆ బకాయిలు ఉన్నట్లు ఆడిట్‌లో స్పష్టమైందని గుర్తు చేశారు.

గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎరువుల కొరత రాకుండా అన్‌సీజన్‌లోనే ముందస్తుగా నిల్వలను తెప్పించి సొసైటీలు, దుకాణాలలో సిద్ధంగా ఉంచేవారని గుర్తుచేశారు.

గతంలో రూ. 1200 గా ఉన్న 20:20 (బీస్ బీస్) ఎరువుల బస్తా ధరను నేడు ఏకంగా రూ. 2150 కి జీలుగు 1450 నుండి ఏకంగా 2450 కి పెంచి బీజేపీ కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించకపోతే సమాజం ఏం తింటుందని ప్రశ్నించారు. రైతులను రోడ్ల మీద కూర్చోబెట్టడమే ఈ ప్రభుత్వాల సాధన అయితే, రాబోయే రోజుల్లో అన్నదాతలు పాలకులకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.

కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎకరానికి రూ. 10,000 చొప్పున రైతు బంధు అందించి, రూ. 75,000 కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారని,అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ. 15,000 ఇస్తామని హామీ ఇచ్చినా, ఐదు సీజన్లు గడిచినా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అలాగే రూ. 2 లక్షల రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బాల్కొండ నియోజకవర్గంలో అనేక మంది రైతులు ఇంకా లబ్ధి పొందలేదని పేర్కొన్నారు.

యూరియా సరఫరా విషయంలో కేసీఆర్ ప్రభుత్వం ముందస్తుగా నిల్వలు ఏర్పాటు చేసి రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేదని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు స్మార్ట్‌ఫోన్లు, యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడంతో యూరియా పొందడం కష్టమవుతోందన్నారు. ఒకేసారి అవసరమైన ఎరువులు ఇవ్వకుండా పరిమితంగా పంపిణీ చేయడం వల్ల రైతులు పలుమార్లు తిరగాల్సి వస్తోందని విమర్శించారు.